
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 ఖమ్మం

శనివారం 19 ఆగస్టు 2017



సుమధుర దృశ్యం

- చిత్రం వేవేల భావాల సమాహారం
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఒక చిత్రం.. వేనవేల భావాల సమాహారం. ప్రకృతి సోయగం.. శ్రమైక సౌందర్యం.. నది పరవళ్లు.. కొత్త చివుళ్లు తొడిగే వృక్షాలు.. ఒక్కటేమిటి కెమెరాలో బంధి అయ్యే ప్రతి చిత్రం ఒక సుమధుర దృశ్యమే. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' విలేకరుల చిత్రాలు.. మీకోసం..

సెంటర్‌స్ప్రెడ్‌లో

హైవే పనులను త్వరితగతిన చేపట్టండి

- ఖమ్మం - సూర్యాపేట, ఖమ్మం - అశ్వారావుపేట రహదారులపై తుమ్మల సమీక్ష
- నేషనల్ హైవే అథారిటీ అధికారులతో హైదరాబాద్‌లో భేటీ

7



నేషనల్ హైవే అథారిటీ అధికారులతో హైదరాబాద్‌లో సమీక్షిస్తున్న తుమ్మల

హై టెన్షన్



ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండకు చెందిన పురుషోత్తం



వెలుగులు అందించే కరెంటు.. చీకట్లు మిగులుస్తోంది. ఇళ్లు, పొలాల దగ్గర ఉండే విద్యుత్ తీగలు యమపాశాలుగా మారుతున్నాయి. జనావాసాలకు దూరంగా ఉండాల్సిన హైటెన్షన్ వైర్లు ప్రజలను టెన్షన్‌కు గురిచేస్తున్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల అవగాహన లోపం కారణంగా పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పలు ఘటనల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మూడేళ్లలో ఇరు జిల్లాల్లో జరిగిన ప్రమాదాల సంఖ్య మరింత ఆందోళన రేకెత్తిస్తోంది.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం

11



విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన కల్లూరు మండలం యజ్ఞనారాయణ పురం రైతు శ్రీనివాసరావు (ఫైల్)

- మృత్యుపాశాలుగా కరెంటుతీగలు
- విద్యుదాఘాతంతో మృత్యువాత పడుతున్న ప్రజలు
- మూడేళ్లలో 65 ప్రమాదాలు
- ఇరు జిల్లాల్లో 469 పశువులు బలి
- ఇప్పటి వరకు రూ.కోటిన్నర పరిహారం

మూడేళ్లలో విద్యుత్‌షాక్‌తో మరణించిన వారు, గాయపడిన వారు..

సంవత్సరం	ఖమ్మం	భద్రాచలం	సత్తుపల్లి	కొత్తగూడెం
2015-16	7	2	3	4
2016-17	13	5	8	14
2017-18	5	2	2	5

విద్యుత్ ప్రమాదాల్లో మృత్యువాత పడిన పశువుల సంఖ్య

సంవత్సరం	ఖమ్మం	భద్రాచలం	సత్తుపల్లి	కొత్తగూడెం
2015-16	43	16	84	56
2016-17	38	02	94	58
2017-18	23	10	33	12

'స్వచ్ఛ'నెలవులు

- జిల్లానుంచి జాతీయస్థాయికి నాలుగు పాఠశాలలు
- స్వచ్ఛభారత్‌లో మేటిగా నిలిచిన సర్కారు బడులు
- సింగారెడ్డిపాలెం, గండుగులపాడు, మల్లవరం, కారేపల్లి స్కూళ్లకు జాతీయ పురస్కారాలు
- ఒకటిన ఢిల్లీలో నగదు బహుమతి ప్రదానం

విద్యా ఉద్యానవనాలు గుబాళించాయి. స్వచ్ఛతలో మేటిగా నిలిచాయి. పరిశుభ్రతలో ఎవరెస్టంత ఎదిగాయి. చిట్టిచేతులు ఏకమై ఆదర్శ ఆవరణలను తయారు చేశాయి. అద్దంలాంటి వారి మనసును పెద్దలైన ఉపాధ్యాయులు ప్రభావితంచేశారు. ప్రణాళిక, పటిష్ఠ సంకల్పంతో సమష్టిగా ముందడుగు వేశారు. ఇంకేం.. విత్తనాలు మొలకెత్తాయి.. మొక్కలు వనాలయ్యాయి.. సరస్వతీ నిలయాలు స్వచ్ఛ భారత్‌లో 'సరిలేరు నాకెవ్వరంటూ' స్వచ్ఛత బావుటా ఎగురవేశాయి. ఆ రెపరెపలు ఢిల్లీ స్థాయిలో వినిపించాయి. ప్రతిగా జిల్లాలోని నాలుగు ప్రభుత్వ విద్యాలయాలు జాతీయ పురస్కారానికి ఎంపికయ్యాయి.

9



తల్లాడ మండలం మల్లవరం పాఠశాల

స్థలాన్వేషణ..?

- ఎన్నెస్పీ స్థలంలో సమీకృత కలెక్టరేట్ నిర్మాణానికి అడ్డంకులు
- రఘునాధపాలెం వైపా..? వైరారోడ్డు వైపా..?
- సీఎస్ సమావేశానికి వెళ్లిన కలెక్టర్..
- నేడు సీఎం భేటీ...



11

సకల ప్రాణకోటిలో మానవజన్మే ఉత్తమం

శ్రీకాళీ వనాశ్రమ పీఠాధిపతులు యోగిని చంద్రకాళీ ప్రసాద మాతాజీ



మధిర: జంతూనామ్ నరజన్మదొర్లభం అను నానుడిని అనుసరించి సకల ప్రాణకోటిలో ఉన్న 84లక్షల జీవ రాశుల్లో మానవజన్మ ఉత్తమమైనదని శ్రీకాళీ వనాశ్రమ పీఠాధిపతులు యోగిని చంద్రకాళీ ప్రసాద మాతాజీ తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చివరి శ్రావణ శుక్రవారాన్ని నిర్వహించిన కార్యక్రమంలో మాతాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. తొలుత మాతాజీకి ఆలయకమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌సెంటర్ వద్ద ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రదర్శనగా వర్తక సంఘం కళ్యాణమండపం వద్దకు చేరుకున్నారు. అనంతరం భక్తులనుద్దేశించి మాతాజీ అనుగ్రహభాషణం, ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. జీవులు పురాకృతముగా చేసిన పాపపుణ్య ఫలాలతో ఉత్తరోత్రజన్మలు పొందుచూ విశిష్టమైన, పవిత్రమైన అలభ్యయోగప్రదమైన మానవజన్మకు వచ్చినట్లు తెలిపారు. అటువంటి జీవుడు పునర్జన్మరాహిత్యమును, జననమరణ బంధవిముక్తిని పొందగోరుచున్నాడని తెలిపారు. అందుకు నీతివంతమైన ప్రవర్తనతోపాటు ధర్మాన్ని కాపాడుతూ ధర్మబద్ధంగా జీవిస్తే భగవంతుడి అనుగ్రహం లభిస్తుందన్నారు. దేవుడు ఒక్కడేనని వివిధ శ్రీకృష్ణుడు, విష్ణువు, శ్రీరాముడు, అమ్మవార్లు అను వివిధ పేర్లతో మానవుడు విభజించుకొని పూజిస్తున్నారని తెలిపారు. ఎవరిని పూజించినా ధర్మబద్ధంగా ఉంటే భగవంతుడి అనుగ్రహం లభిస్తుందని తెలిపారు.

ఎస్‌ఎంసీల బలోపేతానికి మార్గదర్శకాలు..



బోనకల్: పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీల బలోపేతానికై రాష్ట్ర విద్యాశాఖ తగు మార్గ దర్శకాలను జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఆర్‌సీనెం.382/ ఎస్ఎస్ఏ/ సీఎంవో/ టీ4/2016 ద్వారా తగు సూచనలను విద్యాశాఖాధికారులకు స్పష్టం చేసింది. చైల్డ్ ఇన్‌ఫో వెబ్‌సైట్‌లో విద్యార్థుల పేర్లు, ఆధార్ నెంబర్లతో పాటు ఎస్ఎంసీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను పొందుపరచాలి. మండల, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలి. పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక సమావేశాలను నిర్వహించి వారికి హ్యాండ్‌బుక్‌లు ఇచ్చి చైతన్యపరచాలి. పాఠశాలకు, సమాజానికి మధ్య వారధిలా పనిచేసి అందరిని బడులలో భాగస్వామ్యం కల్పించేలా చూడాలి. పాఠశాలల ఆధునికీకరణ కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు సంప్రదించాలి. ప్రత్యేకంగా పంచాయతీలు, మండల పరిషత్‌లను పాఠశాలల అభివృద్ధిలో సహకారం అందించాలి. విద్యార్థులకు నాణ్యమయిన విద్యనందించేలా ప్రతీఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలి.

ప్రభుత్వ ఉద్యోగమే

లక్ష్యంగా కష్టపడ్డా..

పుల్లా నతానియేలు, ఏఎస్‌డబ్ల్యువో, భద్రాచలం



ఇంటర్వ్యూ Interview

- భద్రాచలంటౌన్

ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే దృఢ సంకల్పంతో ఇంటర్ చదివే రోజుల్లో రోజుకు 12 కి.మీ. కాలినడకన వెళ్లిమరీ కష్టపడి చదువుకున్నానని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుల్లా నతానియేలు అన్నారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనప్పటికీ తనను చదివించారన్నారు. కష్టాల నడుమ వసతిగృహాల్లో చదువుకున్నానని, అదే హాస్టల్‌కు ఏఎస్‌డబ్ల్యువోగా విధులు నిర్వహించడం తన అదృష్టమన్నారు. 'ఆంధ్రజ్యోతి' ఆత్మీయ పలకరింపుతో మాట్లాడారు. ఆ సంగతులు మీకోసం..

వ్యవసాయ కూలీ కుటుంబం

ఒకప్పటి కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ మా సొంతూరు. తల్లిదండ్రులు రాజమ్మ, సామ్‌లు పూర్తి నిరక్షరాస్యులు, వ్యవసాయ కూలీ కుటుంబం. ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కాచెల్లెళ్ల. పూర్తిగా చదువుకోలేని పేద కుటుంబం మాది.

అమ్మ రాజమ్మ, అన్న దానియేలు ప్రోత్సాహం

అమ్మ రాజమ్మ చదువుకోవాలని ప్రోత్సహించారు. ఎప్పుడు చదువుకోవాలని కూలి పనులు చేసిన ఆ కష్టాన్ని చేయవద్దని చెప్పేవారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండాలని సోదరుడు దానియేలు నా ఇంటర్ చదువులకు జీతానికి ఉండి డబ్బు ఇవ్వడం జీవితంలో మరిచిపోలేను.

12 కి.మీ. కాలినడకన కాలేజీకి వెళ్లాను

ఇంటర్లో చదువుకొనేందుకు ఉప్పల్ నుంచి హుజూరాబాద్ కాలేజీకి 12 కి.మీ. కాలినడకన వెళ్లి మరీ చదువుకున్నాను. అంతగా బస్సు సౌకర్యం ఉండేది. బస్సు లేకపోతే కాలేజీ మానేయకుండా మా బ్యాచ్ కాలినడకన వెళ్లేవాళ్లం.

తొలి ఉద్యోగం హాస్టల్ వార్డెన్

హాస్టల్‌లో చదివా. మా కుటుంబం మగవారిలో నేనొక్కడినే చదువుకున్నాను. టీటీసీ పూర్తి కాగానే హాస్టల్‌లో వార్డెన్‌గా ఉద్యోగం రావడం గర్వంగా ఉంది.

చదివితే వెలుగొస్తది..

మా అక్కయ్య దెబోరా కుమారుడు డా. ఎం.దయానిధి మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా కలెక్టరుగా పని చేస్తున్నాడు. నా భార్య గృహిణి. ముగ్గురు అమ్మాయిలు. ఇద్దరు అబ్బాయిలు సంతానం. చదువుతోనే ఏదైనా సాధ్యం.

చినుకుల దిగులు లేదిక..!

ద్విచక్ర వాహనాలకు రెయిన్ అంబ్రెల్లాలు

అందుబాటు ధరల్లో, స్థానిక మార్కెట్‌లో..

సెల్‌ఫోన్లకూ రక్షణ కవచాలు





- ఖమ్మం అర్బన్

వర్షాకాలంలో ద్విచక్ర వాహనదారుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఒక వైపు బండి తడుస్తుండటం, ఒంటిపై దుస్తులు తడిచి అసౌకర్యంగా మారటంతోపాటు విలువైన సెల్‌ఫోన్ సైతం తడిచి పాడై పోతుండటం సర్వ సాధారణం. తడవటం వల్ల సాధారణ జలుబు జ్వరాలు వంటి అనారోగ్యాల నుంచి నెమ్ము వంటి శ్వాస సంబంధిత రోగాల బారిన పడుతుండటమూ తెలిసిందే. వర్షాకాలం నెలల తరబడి కొనసాగే ఈ సమస్య ద్విచక్ర వాహన దారులందరికీ అనుభవమే.. వానలో ప్రయాణం ఎంత వాయిదా వేసుకున్నా అవసరాల రీత్యా కొన్నిసార్లు ప్రయాణించక తప్పని పరిస్థితి . ఈ నేపథ్యంలో విపణిలోకి ద్విచక్ర వాహనాలకు రెయిన్ అంబ్రెల్లాలు వచ్చాయి. చూడచక్కని రంగుల్లో, అందుబాటు ధరల్లో మార్కెట్‌లో ఉన్నాయి. పరిమిత వేగంతో ప్రయాణించే వారికి ఇవి ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి.

వర్షం నుంచి రక్షణ పొందడానికి ఆధునిక రక్షణ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ద్విచక్ర వాహనాలకు గొడుగుల్లాంటి పై కప్పులు, సెల్ ఫోన్లకు రక్షణ తొడుగులు మార్కెట్‌లో లభ్యం అవుతున్నాయి. ద్విచక్ర వాహనాలకు వాన నుంచి ర క్షణ కల్పించేందుకు రెండు విధాలైన వస్తువులు లభిస్తున్నాయి. ఒక రకం ద్విచక్ర వాహనం ముందు నుంచి వెనుక వరకు పూర్తిగా పైభాగమంతా కప్పేసే విధంగా ఇంద్ర ధనస్సు ఆకృతిలో ఉండగా మరొక రక్షణ పరికరం గొడుగు ఆకృతిలో లభ్యం అవుతోంది.. మొదటి రకం రక్షణను ద్విచక్ర వాహనం హ్యాండిల్ పై నుండి పందిరి వేసినట్లుగా వెనుక క్యారేజ్ వరకు కప్పి ఉంటుంది.. దీనిని పారదర్శకమైన ప్లాస్టిక్ కవర్ తో తయారు చేయటంతో ఎదురుగా వచ్చే వాహనాలు, రోడ్లు వాహన చోదకులకు యథావిధిగా కనిపిస్తాయి. పెద్ద జల్లు కొడితే పక్క బాగాలు కొంత తడిచినా ముఖ్యంగా తలకు, జేబుల్లోని సెల్ ఫోన్లకు రక్షణ ఉంటుంది. మరొక డిజైన్ గొడుగును పోలి ఉంటుంది. కురిసే వర్షం గొడుగుపై పడి వెనక్కి జారి పోయే విధంగా రూపొందించారు.

రంగు రంగుల్లో..

ద్విచక్ర వాహన చోదకులను వర్షం నుండి రక్షించే ఈ కవర్లు రకరకాల రంగులు, పలు రకాల నాణ్యతలో లభ్యం అవుతున్నాయి.. స్కూటీ, స్కూటర్, మోపెడ్, బుల్లెట్, తదితర వాహనాలు వాటి రంగులకు నప్పే విధంగా వీటిని ఎంచుకోవచ్చు..

పరిమిత వేగానికి లోబడే.

గొడుగు ధరించి బయట నడిచే సమయంలో బలమైన గాలి వీచి చేతిలో గొడుగు ఎగిరి పోవటం, లేదా వెనక్కు తిరిగి పోతుండటం తెలిసిందే.. ద్విచక్ర వాహనాలకు అమర్చే గొడుగుల్లాంటి కవర్లకు సైతం ఆ సమస్య ఉంది..ఈ కవర్లు పరిమిత వేగానికి లోబడే రక్షణ నిస్తాయి. 40 కిలో మీటర్ల వేగానికి లోబడే ఇవి అమర్చిన విధంగా ఉంటాయి వాహన వేగం అధికంగా ఉంటే కవర్లు చిరిగి పోవటం, లేదా దిశ మారటం వంటి సమస్యలు ఉంటాయి.

వానకే కాదు..

ఈ రక్షణ కవర్లు కేవలం వర్షానికే కాదు.. ఎండ నుండి కూడా రక్షణ కల్పిస్తాయి.. ఎండ సమయంలో బయటకు వచ్చినపుడు ప్రమాదకర అల్ట్రా వయోలెట్ కిరణాలు ఒంటిపై పడకుండా ఈ కవర్లు నిరోధిస్తాయి.

ధరలు ఇలా..


ఈ కవర్ల ధరలు రంగులు, డిజైన్ , నాణ్యతలను బట్టి రూ. 899, 9999, 1199, 1599 నుంచి 1999 వరకు ఉన్నాయి.. ఈ వస్తువులు ఖమ్మం నగరంలో అతి కొద్ది సంఖ్యలోనే కనిపిస్తున్నాయి. మార్కెట్‌లోకి పూర్తి స్దాయిలో అందుబాటులో రాని కారణంగా యువత ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు.



సెల్‌ఫోన్ తొడుగులు..

వర్షాకాలంలో మరొక ప్రధాన సమస్య సెల్ ఫోన్లు తడిచి పాడవటం, అతి సున్నితమైన గాడ్జెట్లు కొద్ది పాటి నీళ్ల పడినా సరే పనికి రాకుండా పోతుంటాయి.. సెల్ ఫోన్ వానకు తడవకుండ రక్షించేందుకు మనం ఇప్పటి వరకు ఏదైనా పారదర్శకమైన ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి ఉంచుతున్నాము.. సరిగ్గా అదే విధంగా ఆధునిక కవర్లు అందుబాటులోకి వచ్చాయి.. చాలా తక్కువ బరువుండే ఉండే ఈ కవర్లు సెల్ ఫోన్‌ను వర్షం బారినుంచి పూర్తిగా రక్షిస్తాయి.. పారదర్శకమైన కవర్ కారణంగా.. ఫోన్‌ను కవర్ లో ఉంచే మాట్లాడగలగే విధంగా, నెంబర్ డయల్‌తోపాటు తదితర అన్ని ఫీచర్లను యథావిధిగా ఆపరేట్ చేసుకునే విధంగా ఉంది.. వీటి ధరలు రూ. 100 నుంచి రూ. 300 వరకు ఉన్నాయి.

మినీ లోకం



మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

వైరాలో జిల్లాస్థాయి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా: మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికోసం సీఎం కేసీఆర్ పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ పేర్కొన్నారు. వైరాలోని కామిశెట్టి కల్యాణమండపంలో శుక్రవారం జిల్లాలోని మత్స్యకారులతో చేపపిల్లల సరఫరా, పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. చేపపిల్లల సరఫరాకు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలతో ఉన్న బ్రోచర్‌ను ఎమ్మెల్యే విడుదల చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. చేతివృత్తులు, కులవృత్తులను ప్రోత్సహించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అందులో భాగంగానే మత్స్యకారుల జీవనోపాధిని పెంపొందించి, ఆర్థికంగా చేయూతనిచ్చేందుకుగాను నూరు శాతం రాయితీపై చేపపిల్లలను సరఫరా చేస్తుందని వివరించారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మదన్‌లాల్ కోరారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమపథకాల గురించి వివరించారు.

జిల్లా మత్స్యశాఖ అధికారి హన్మంతరావు మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు రిజర్వాయర్లు, 966చెరువులు, కుంటల్లో వందశాతం రాయితీపై 3.78కోట్ల చేపపిల్లలను సరఫరా చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, చెరువులవారీగా ఏయేసైజుతో ఉన్న చేపపిల్లలను సరఫరాచేసేది, వీటి పర్యవేక్షణకుగాను కొంత మందిసభ్యులతో కమిటీల ఏర్పాటు తదితర విషయాల గురించి వివరించారు. అనేక సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో వైరా వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ బాణోతు నర్సింహారావు, జిల్లా మత్స్యపారిశ్రామిక సహకారసంఘం అధ్యక్షుడు యడవల్లి చంద్రయ్య, వైరా మత్స్యశాఖాధికారి జి.శివప్రసాద్ పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్, అధికారులు .. పాల్గొన్న మత్స్యకారులు

24లోగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తులు అందజేయండి

డీఈవో విజయలక్ష్మీబాయి

ఖమ్మం ఎడ్యుకేషన్: ఈ నెల 24వ తేదీ లోగా ఉత్తమ ఉపాధ్యాయుల జిల్లాస్థాయి అవార్డులకు దరఖాస్తులు అందజేయాలని డీఈవో విజయలక్ష్మీబాయి శుక్రవారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వపాఠశాలల ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు తమ దరఖాస్తుల వివరాలను హెచ్‌ఎంలు, ఎంఈవోలతో ధ్రువీకరించి.. డీఈవో కార్యాలయంలో రెండు కాపీలను అందజేయాలన్నారు.

ర్యాగింగ్ పాల్పడితే జైలు జీవితమే: సీఐ సాంబరాజు

కారేపల్లి: ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుపైనే దృష్టిసారించాలని.. సహవిద్యార్థులను ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే వారికి పూర్తికాలం జైలు జీవితం తప్పదని కారేపల్లి సీఐ సాంబరాజుఅన్నారు. శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. విద్యార్థులు చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. తోటి విద్యార్థులను సోదరభావంతో కళాశాలలోకి ఆహ్వానించాలన్నారు. ర్యాగింగ్ పేరుతో వారిని ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అన్నెం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. కారేపల్లిలో పలుప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేశామన్నారు. రైల్వేస్టేషన్, బస్టాండ్‌సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ విద్యార్థి కదలికను తప్పక గమనించనున్నట్టు తెలిపారు. తప్పుచేస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కె.ప్రకాశం మాట్లాడుతూ.. కళాశాల 80 కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి తరగతిగదిలో విద్యార్థులను గమనిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జాన్‌బాబు, డెరక్టర్ ఎన్.రామారావు, ఏవో జాలాది భద్రయ్య తదితరులు పాల్గొన్నారని ఎస్ఐ తెలిపారు.

అటవీ అధికారుల పోస్టులకు ఉచితశిక్షణ

బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీలత

ఖమ్మం ఎడ్యుకేషన్: ఖమ్మంనగరంలోని బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో అటవీశాఖలో వివిధ పోస్టులకు సంబంధించిన పరీక్షలకు ఉచితశిక్షణ ఇస్తున్నట్టు స్టడీసర్కిల్ డైరెక్టర్ జి.శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల బీసీఅభ్యర్థులు ఈ నెల 21 నుంచి 31వతేదీలోగా ఆన్‌లైన్ రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. httptsbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. గ్రామీణప్రాంత అభ్యర్థుల కుటుంబ వార్షికఆదాయం రూ.1.50లక్షలు, పట్టణప్రాంత అభ్యర్థులకు రూ.2 లక్షలకు మించరాదన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచితంగా భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నామని శ్రీలత వివరించారు. వివరాలకు 9573859598, 08742- 227427 నంబరు ద్వారా సంప్రదించాలన్నారు.

'సాయిస్ఫూర్తి'లో నూతన ఓటర్ నమోదుపై అవగాహన

సత్తుపల్లి: సత్తుపల్లి మండలం గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ విజయ కుమార్ కళాశాలలో ఆన్‌లైన్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోని, ఓటు హక్కు పొందాలన్నారు.

అసంపూర్తిగా డ్రెయిన్ల నిర్మాణం

- మురుగునీరు నిలిచి దుర్గంధం
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి మండలం గంగారంలో గత కొన్ని రోజులుగా సైడ్‌డ్రైన్‌లలో మురుగునీరు నిలిచిపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గంగారం రోడ్డు విస్తరణలో భాగంగా గతంలో ఉన్న సైడ్‌డ్రైయిన్‌లను తొలగించి నూతనంగా డ్రైయిన్‌ల నిర్మాణ పనులు చేపట్టారు. గత 10 రోజుల వరకు నిర్మాణ పనులు శరవేవగంగా జరిగినప్పటికీ ప్రస్తుతం నిర్మాణం పనులు ఆగిపోయాయి. దీంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలనీల్లోని మురుగునీరు అసంపూర్తిగా నిర్మాణం జరిగిన సైడ్‌డ్రైయిన్‌లోకి చేరి దుర్గంధం వెదజల్లుతోంది. నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో డ్రెయిన్‌లోకి వచ్చి చేరిన నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు సైతం డ్రెయిన్‌లోకి చేరి ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. గత కొన్ని రోజులుగా మురుగు, వర్షపు నీటితో నిండి ఉండడంతో రోడ్డు పక్కన నిలిపిన లారీ డ్రైవర్లు, గ్రామానికి, కాలనీల్లోకి కొత్తగా వచ్చిన వ్యక్తులు డ్రెయిన్‌లో పడి ప్రమాదాలకు గురి అయిన సంఘటనలు ఉన్నాయి. కాలనీల్లోని మురుగునీరు డ్రెయిన్‌లోకి చేరి బయటకు పోయేందుకు వీలు లేకపోవడంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైయిన్‌ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


గంగారం సైడ్ డ్రైయిన్‌ల్లో నిలిచిన మురుగునీరు

మురుగు వెళ్లేదారిలేక ఇబ్బందులు

పెనుబల్లి: గిరిజన గ్రామమైన బ్రహ్మళ్లకుంటలో ఆర్‌అండ్‌బీ రహదారికిరువైపులా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో నుంచి పులిగుండాల ప్రాజెక్టుకు వెళ్లే రహదారి ఉండడంతో గ్రామం సరిహద్దు వరకు ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు నిర్మాణం జరిపారు. రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రెయిన్ లేకపోవడంతో ఇళ్లలోని నీటితోపాటు వర్షపు నీరు రోడ్డుపైకి చేరుతుండడంతో బీటీ రోడ్డు పాడవ్వడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల మధ్యనే నీరు నిల్వ ఉండి ఈగలు, దోమలు చేరి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. గ్రామంలోని రామాలయం, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వెళ్లే రహదారి ప్రాంతాల్లో నీరు నిలిచి ఉంటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సృజన సాహితీ ఆధ్వర్యంలో సాహిత్య సదస్సు

సత్తుపల్లి: సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం సాహిత్య సదస్సు నిర్వహించనున్నట్టు సాహిదా సమాఖ్య బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య బాధ్యులు మాట్లాడుతూ ఉపనిషత్తుల సారాంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పూర్వాధిపతి డాక్టర్ మసన చెన్నప్ప హాజరై ప్రసంగించనున్నట్టు తెలిపారు. తెలుగు మాధ్యమంలో సివిల్స్ సాధన ఎలా? అనే అంశంపై సివిల్స్ కోచింగ్ నిపుణులు డాక్టర్ శాస్త్రి అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరసింహారావు, సృజన బాధ్యులు వాసు, ఆడమ్స్, రామకృష్ణ, మధుసూదన రాజులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీ బహూకరణ

తల్లాడ: తల్లాడ మండలం అంజనాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో డిజిటల్ క్లాసుల నిర్వహణకుగాను ఎల్ఈడీ టీవీని ఎన్ఆర్ఐ ఎం.రవికిషోర్ బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో ఎల్ఈడీ టీవీ, డీవీడీ ప్లేయర్‌ను ప్రధానోపాధ్యాయుడు కె.రంగాచార్యులకు రవికిషోర్ తండ్రి రామకృష్ణమాచార్యులు చేతులమీదుగా బహూకరించారు. ఈసందర్భంగా ఎంఈవో ఎన్.దామోదర్‌ప్రసాద్ మాట్లాడుతూ బోధనకు ఉపయోగపడే ఉపకరణాలను బహూకరించిన ఎన్ఆర్ఐ రవికిషోర్‌ను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి స్థానిక ప్రముఖులు పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.దయాకర్, ఎ.గోపాలకృష్ణ, రజని, సత్యనారాయణ, సర్పంచ్ ఆదూరి పుష్పావతి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ యశోద లక్ష్మి, చలపతి, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మస్తాన్, నరేష్

తల్లాడ: డీవైఎఫ్ఐ తల్లాడ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్.మస్తాన్, సత్తెనపల్లి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీవైఎఫ్ఐ తల్లాడ మండల మహాసభ శుక్రవారం తల్లాడలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 15మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సర్వేచేసి భూమి అప్పగించండి: అధికారులకు విన్నపం

కల్లూరు: కల్లూరులోని ఎన్నెస్పీ డివిజన్ పరిధిలో గల మదిర బ్రాంచ్ కాలువ సమీపాన తమ పేరున పట్టా కలిగిన భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ప్రభుత్వం తరుపున సమగ్ర సర్వేచేసి ఆ భూమిని తమకు అప్పగించాలని కల్లూరుకు చెందిన ముస్లిం, మైనారిటీలు ఎస్కే. యాకూబ్‌మియా, ఎస్కే. అమీనా ప్రభుత్వ అధికారులను కోరారు. కల్లూరులో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మదిర బ్రాంచ్ కాలువ సమీపాన తమ తండ్రి ఎస్కే. బుడెన్ పేరుమీద పట్టా కలిగి సర్వే నెంబర్ 228/అ/2 ప్రకారం మూడు ఎకరాల మూడు కుంటల భూమి ఉండగా, ఆభూమిలో వ్యవసాయం చేసి తమ తండ్రి కుటుంబాన్ని పోషించేవాడని వివరించారు. సాగర్ కాలువ నిర్మాణం జరగక ముందు ఈభూమికి ఎటువంటి నీటి వసతి లేని కారణంగా మెరక పంటలు సాగు చేయగా నష్టం రావడంతో తాము ఖాళీగా వదిలివేశామని వివరించారు. తమ భూమికి సమీపాన కొంతమంది వ్యక్తులు కాలక్రమంలో అక్రమంగా రెండు ఎకరాల భూమిని ఆక్రమించుకొని నకిలీ పత్రాలు సృష్టించి చివరకు రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. తమ పేరు మీద గల భూమి ఆక్రమణకు గురైన విషయమై కల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో గతంలో జరిగిన గ్రీవెన్స్‌డేకు వచ్చిన కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు విన్నవించుకున్నామని వారు తెలిపారు. భూమికి అసలైన వారసులం తామేనని.., భూమి హక్కు పత్రాలు తమ వద్దే ఉన్నందున రెవెన్యూ అధికారులు సర్వే చేసి తమ భూమిని తిరిగి అప్పగించాలని వారు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ ల్యాబ్ ప్రారంభం

వేంసూరు: వేంసూరు జిల్లాపరిషత్ పాఠశాలలో శుక్రవారం డిజిటల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే శాఖలో సివిల్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్న పాఠశాల పూర్వవిద్యార్థి టి.సూర్యనారాయణ డిజిటల్ ఏర్పాటుకు రూ.లక్ష 30 వేలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా దాత టి.సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి, టెక్నాలజీని ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం.కృష్ణకుమారి, ఎంపీడీవో బండి గోవిందరావు, తహసీల్దార్ ఎన్.టి.ప్రకాష్‌రావు, ఎంఈవో సీహెచ్ వెంకటేశ్వర్‌రావు, సర్పంచి గోపాలకృష్ణ, ఎంపీపీ మోటపోతుల జగన్నాధం, ఉపాధ్యాయులు బాలకృష్ణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మధు, విజయకుమారి పాల్గొన్నారు.


డిజిటల్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దటమే లక్ష్యం

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి మండలాన్ని బహిరంగా మల, మూత్ర విసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకొని అధికారులు పనిచేస్తున్నారని సత్తుపల్లి ఎంపీడీవో ఎన్.రవి అన్నారు. మండలపరిధిలోని బుగ్గపాడు గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామపంచాయతీల్లో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. ఇందుకోసం సర్పంచిలు, అధికారులు గ్రామాల్లోని వారికి మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించాలన్నారు. బుగ్గపాడులో 333 మంది మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉండగా 209 మందికి మంజూరయ్యాయి. 40 మంది నిర్మాణాలు పూర్తిచేసుకోగా, 80 నిర్మాణంలో ఉన్నాయి. 20 మంది మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు శంకుస్థాన చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి ప్రభుత్వ పథకాలు నిలిపివేయడం జరుగుతుందన్నారు. రేషన్, కరెంట్, తాగునీటి కనెక్షన్ తదితర వాటిని నిలిపివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నందికోళ్ల నాగమణి, కార్యదర్శి చైతన్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.


సర్పంచ్, కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తైన సర్పంచులకు సన్మానం

సత్తుపల్లి మండలంలో నూరుశాతం

మరుగు దొడ్ల నిర్మాణ కార్యక్రమంలో ఎంపీడీవో

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసిన నారాయణపురం, పాకలగూడెం గ్రామపంచాయతీల సర్పంచ్‌లను, కార్యదర్శులను సత్తుపల్లి తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య, ఎంపీడీవో ఎన్.రవిలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీసుకొని మిగతా పంచాయితీలు నూరుశాతం నిర్మాణాలు పూర్తిచేసి మండలానికి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. నూరుశాతం నిర్మాణాలు పూర్తిచేసిన నారాయణపురం ఉపసర్పంచి, పాకలగూడెం సర్పంచ్, గ్రామకార్యదర్శులు దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మలిశెట్టి చెన్నారావు, చీకటి చైతన్య, శ్రీనివాసరావులను శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ దీనమ్మ, ఈజీఎస్ ఏపీవో బాబురావు పాల్గొన్నారు.

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	జయ జానకీ నాయక
• శ్రీబాలాజీ	ఫిదా
• సాయి బాలాజీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	కాటమరాయుడు

జాతీయ రహదారి నిర్మించాలి

● వేంసూరు వాసుల విన్నపం

● మంత్రి తుమ్మలకు కలిసేందుకు సన్నద్ధం

వేంసూరు: రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేయించిన ఖమ్మం-అశ్వారావుపేట జాతీయ రహదారిని వేంసూరు మండలం మీదుగా నిర్మించాలని వేంసూరు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు కోరుతున్నారు. 1952 నుంచి వేంసూరు కేంద్రంగా నియోజకవర్గం ఉండేదని, తరువాత సత్తుపల్లి కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయటంతో అభివృద్ధి మొత్తం సత్తుపల్లిలో కేంద్రీకృతమైందని మండల ప్రజలు అంటున్నారు. తుమ్మల నాగేశ్వరరావు మొద టిసారి మంత్రి అయిన నాటినుంచి వేంసూరు మండలం అభివృద్ధి జరిగినప్పటికీ జాతీయ రహదారిని కూడా వేంసూరు మండలం మీదుగా నిర్మిస్తే మండల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని కోరుతున్నారు. దీనికితోడు సత్తుపల్లి పట్టణం మధ్య నుంచి జాతీయ రహదారి నిర్మించొద్దని అక్కడ భవనాల యజమానులు కోరుతున్నారని, బైపాస్ నిర్మించటంలో కూడా సాంకేతికపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద నుంచి వేంసూరు మండలం మీదుగా జాతీయ రహదారిని నిర్మిస్తే సత్తుపల్లి సమస్య కూడా తీరుతుందని వేంసూరు మండలప్రజలు సూచిస్తున్నారు. వేంసూరు మండలం నుంచి జాతీయ రహదారిని నిర్మించే విషయాన్ని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు. ఈమేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం ఇచ్చేందుకు మండల ప్రజలు సిద్ధమవుతున్నారు.



వేంసూరు రహదారి

'రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం'

కారేపల్లి: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని వైరా నియోజకవర్గ నాయకుడు లావుడ్యా రాములు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా లావుడ్యా రాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రాలేరన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ సురేందర్ మనియార్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

విద్యాదానం గొప్పది: డాక్టర్ మురళీకృష్ణ

వైరా: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన నిరుపేద విద్యార్థిని షేక్ రిజ్వానాకు శుక్రవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పుతుంబాక కృష్ణమూర్తి సహకారంతో ఆయన తల్లి పుతుంబాక రామసీతమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు బొర్రా ఉమాదేవి చేతులమీదుగా రూ.పదివేల ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ అన్నిదానాల కంటే విద్యాదానం చాలా గొప్పదన్నారు. నిరుపేద విద్యార్థులకోసం ఈ ఏడాది విద్యాట్రస్టును ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుతుంబాక కృష్ణమూర్తి, యు.శ్యాంబాబు, ఏడునూతల బుచ్చిరామారావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఏపూరి రాజారావు, నంబూరి మధు, చింతనిప్పు వెంకటయ్య, ఏలూరి వెంకటేశ్వర్‌రావు, మిట్టపల్లి వెంకటరమణ, బొర్రా రాజశేఖర్, డాక్టర్ భాస్కర్‌రావు, రమణ పాల్గొన్నారు.


పేద విద్యార్థినికి రూ.పదివేల ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

అనారోగ్యంతో ఉన్న పిల్లలకు వ్యాక్సిన్ వేయించొద్దు

● డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్

సత్తుపల్లి రూరల్: పిల్లలో వచ్చే తట్టు, పొంగు, ఇతర వ్యాధుల ప్రబలకుండా ఉండేదుకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను అనారోగ్యంతో, విషజ్వరాలతో బాధపడుతున్న పిల్లలకు జ్వరం తగ్గేంత వరకూ వ్యాక్సిన్ వేయించవద్దని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో ఎల్.భాస్కర్ నాయక్, గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రశాంతి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలో వ్యాక్సిన్ వేస్తున్న కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగారం పీహెచ్‌సీ పరిధిలో 19815 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయాల్సి ఉందని, ఎంఆర్ వ్యాక్సిన్ ప్రారంభించిన మొదటిరోజు 1931 మంది పిల్లలకు, రెండవ రోజు 1351 మంది పిల్లలకు చొప్పున వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. ఇందుకోసం 224 కేంద్రాలను ఏర్పాటు చేసి 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సిన్ వేసి, మూడు గంటలపాటు పర్యవేక్షణలో ఉంచుతున్నట్లు తెలిపారు. తీవ్ర జ్వరంతో, అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు ఆరోగ్యం కుదుట పడేంతవరకు వ్యాక్సిన్ వేయించొద్దని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా సూచించారు.


ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

తుమ్మలను కలిసిన వీఎం బంజర్ వాసులు

పెనుబల్లి: జాతీయ రహదారి విస్తరణ వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని వీఎం బంజర్‌కు చెందిన వ్యాపారులు, ఇళ్ల యజమానులు శుక్రవారం హైదరాబాద్‌లో రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి తమ ఇబ్బందులు వివరించారు. ప్రస్తుతం వీఎం బంజర్ గుండా వెళుతున్న రాష్ట్రీయ రహదారి 100 అడుగుల వరకు విస్తరించి ఉందని, జాతీయ రహదారి విస్తరణతో మరో 100 అడుగులు అదనంగా విస్తరించే అవకాశం ఉందని, దీంతో తమ వ్యాపార సముదాయాలను, ఇళ్లు, స్థలాలను కోల్పోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. జాతీయ రహదారి విస్తరణ వల్ల తమ వ్యాపారాలతోపాటు చాలామంది ఉపాధిని, నివాసగృహాలను కోల్పోవాల్సి వస్తుందని, జాతీయ రహదారి విస్తరణకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రహదారిని నిర్మించాలని వారు తుమ్మలను కోరారు. దీనిపై తుమ్మల స్పందిస్తూ జాతీయ రహదారి విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని ఆయన వారికి వివరించారు. తమ పరిధిలోని అంశం కాకపోయినా ప్రజాభిప్రాయం మేరకు బైపాస్ రోడ్డు నిర్మించేలా తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వీ.ఎం.బంజర్‌లోని టీఆర్ఎస్ నాయకులు చెక్కిలాల లక్ష్మణరావు చీకటి రామారావు, చెక్కిలాల మోహన్‌రావు, గిరిజాపతిరావు, రవికుమార్ బాధితులు మిట్టపల్లి జనార్థన్, వనమా సత్యప్రసాద్, భూపాల్‌రెడ్డి, వేముల నరసింహారావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


తుమ్మలతో మాట్లాడుతున్న దృశ్యం

భూములు కోల్పోయిన రైతులకు చెక్కుల అందజేత

వేంసూరు: బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు శుక్రవారం నష్ట పరిహారం కింద ఆర్డీవో కుముదినిసింగ్, తహసీల్దార్ ఎన్.టి.ప్రకాష్‌రావు చెక్కులు అందజేశారు. కాలువ నిర్మాణంలో భూములు, చెట్లు కోల్పోతున్న 55 మంది రైతులకు రూ.కోటి ఏడు లక్షలు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ మురళి, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేకుండా వర్షం.. విద్యుత్తుకు అంతరాయం

ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాలలో ఎడతెరిపి లేకుండా ఉదయం ఆరు గంటలనుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. శుక్రవారం భారీవర్షం కారణంగా విద్యుత్ ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు లేకపోవడంతో అంతరాయం కలిగి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. అంతేగాక రోడ్లపై పనిచేసుకునే చిరు వ్యాపారులకు తీవ్ర నష్టం ఏర్పడింది. రోడ్లపై బురద చేరి ప్రజలు నడవడానికి లేక తీవ్ర ఇబ్బందిపడ్డారు. సాయంత్రం వర్షం తగ్గుముఖం పట్టడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకొన్నారు.

చింతకానిలో: మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది.

కల్లూరు బస్‌స్టేషన్‌కు పూర్వవైభవం: ఎంపీ పొంగులేటి

కల్లూరు: కల్లూరు డివిజన్ కేంద్రంలో గల ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు పూర్వవైభవం తీసుకొస్తామని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం కల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఎంపీ పొంగులేటి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రజల సంక్షేమం, సౌలభ్యానికి అనుగుణంగా ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను అభివృద్ధి చేస్తుందన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మరుగునపడిన చంద్రుగొండ బస్టాండ్‌ను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. కల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రయాణికులకు అనువైన విధంగా అభివృద్ధి చేసేందుకు తమవంతుగా కృషిచేస్తున్నట్టు ఎంపీ పొంగులేటి తెలిపారు. బస్టాండ్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.53లక్షల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని వారి సౌలభ్యానికి అనుగుణంగా ఈప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ప్రధాన రహదారిని అనుసంధానం చేస్తూ మండలకేంద్రంలో వ్యాపార రంగానికి నష్టం వాటిల్లకుండా బైపాస్ రహదారి నిర్మాణం చేపడతామన్నారు. జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాను కలిసి ప్రజల అభీష్టానికి అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. వ్యాపార సముదాయ ప్రాంతాలైన వైరా, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి ప్రాంతాల్లో బైపాస్ రహదారుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వ తరపున భూ సేకరణ చేసి నేషనల్ హైవే అథారిటీస్ సంస్థ నిబంధనలు ప్రకారమే బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ జె.వెంకటేశ్వరబాబు, డీఈ జె.భాస్కర్, సత్తుపల్లి నియోజకవర్గ టీఆర్ఎస్ నాయకులు దిశా సభ్యులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, కీసర వెంకటేశ్వర్‌రెడ్డి, భరోతు రాము, దరావత్ మోహన్ నాయక్, మండల టీఆర్ఎస్ కార్యదర్శి మేకల కృష్ణ, ఉబ్బన గోపాల స్వామి, ఉప సర్పంచి బొలగాని తిరుపతిరావు పాల్గొన్నారు.


ఆర్టీసీ అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీ పొంగులేటి

గంజాయి ఎక్స్‌ప్రెస్!

- 'కోణార్క్' రైలులో ఆగని అక్రమ రవాణా
- 20రోజుల వ్యవధిలో 100కిలోలు పట్టివేత

ఖమ్మంక్రైం: కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటంలేదు.. ఈరైలులో కొద్దిరోజులుగా గంజాయి అక్రమ రవాణా బాగోతం వరుసగా బయట పడుతుండటం తెలిసిందే. శుక్రవారం మధిర రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం మరో 30కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేవలం 20రోజుల వ్యవధిలో దాదాపు 100కిలోల గంజాయి పట్టుబడటం ఈరైలులో జరుగుతున్న గంజాయి స్మగ్లింగ్ తీరుకు అద్దం పడుతోంది.. ఒడిషాలోని బరంపురం, విశాఖలోని ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన గంజాయి స్మగ్లర్లు ఈ రైలును ఉపయోగించుకొని అక్రమ రవాణా సాగిస్తున్నారు. హైదరాబాద్ తోపాటు ముంబయి వెళ్లేందుకు కోణార్క్, లోకమాన్య (ఎల్టీ) రైళ్లు అనువుగా ఉండటంతో స్మగ్లర్లు ఈ రైళ్లను ఎంచుకుంటున్నారు. ఈరైళ్లు నేరుగా ముంబయి వెళ్లేవి కనుకరైలు మారకుండానే వెళ్లేందుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ రైలులో గంజాయి పట్టుబడిన సందర్భాల్లో కొన్నిసార్లు ఎవరు రవాణ చేస్తున్నారనే విషయం వెలుగు చూడటం లేదు. సూట్ కేసులు, తదితర పార్శిళ్లలో ఎవరికీ అనుమానం రాకుండా భోగీల్లో ప్రయాణికుల సీట్ల కింద ఉంచుతున్నారు.. వారు పక్క భోగీల్లో లేదా అదేభోగీలో మరో సీట్‌లో ప్రయాణిస్తూ గంజాయి పార్శిల్‌పై కన్నేసి ఉంచుతున్నారు.. పోలీసుల దాడుల్లో పట్టుబడితే అక్కడి నుంచి జారుకుంటున్నారు. కొందరు పేద, మధ్య తరగతి వర్గాల వారిని కూలీకి నియమించుకొని తాము చెప్పిన చోట పార్శిల్‌ను అందజేయాల్సిందిగా ఆదేశిస్తున్నారు. అంతే తప్ప అసలు స్మగ్లర్లు చిక్కటం లేదు. డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో మాదక ద్రవ్యాలను మత్తుపదార్థాలను నిరోధించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం గంజాయిపై కూడా దృష్టిసారించింది. ఈనేపథ్యంలో రైల్వేశాఖ ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు ఖమ్మం రైల్వే పోలీసులు ఈరైలులో మూడు దఫాలుగా గంజాయిని స్వాధీనం చేసుకోగా తాజాగా ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం మధిరలో పట్టుకున్నారు. గతనెల 31న 15కిలోలు, ఈనెల3న 27 కిలోలు, 17న అత్యధికంగా 43కిలోల గంజాయి కోణార్క్ రైలులో దొరికింది.



మధిరలో ఎక్సైజ్ పోలీసుల అదుపులో నిందితులు

మధిరలో 30కిలోల పట్టివేత

- ఇద్దరు ఒడిషా యువకుల అరెస్టు

మధిర: కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో రూ. మూడులక్షల విలువైన 30కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఒడిషా రాష్ట్రం గంజామ్‌జిల్లా సుకుల గ్రామానికి చెందిన ధనుబెహర్, కుహాన్‌బెహర్ అనే ఇద్దరు యువకులు ఈ గంజాయిని ముంబాయికి అక్రమంగా తరలిస్తున్నారు. నిత్యం కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. వీరు అనుమానాస్పదంగా కన్పించారు.వారి వద్ద ఉన్న విద్యార్థులు వాడే బ్యాగులు పరిశీలించగా అందులో 30కిలోల గంజాయి లభ్యమైంది. వీరిపై ఎండీపీఎస్ 1985 యాక్టు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ సీఐ కె.నాగేశ్వరరావు తెలిపారు. ఈదాడుల్లో ఎస్ఐ సౌమ్య, సిబ్బంది నాగరాజు, నరసింహా, నజీమా పాల్గొన్నారు.

పురుగులమందు స్ప్రే చేసిన కూలీ మృతి



తిరుపతయ్య మృతదేహం

బూర్గంపాడు: పురుగులమందు స్ప్రే చేస్తూ అస్వస్థతకు గురైన కూలీల్లో ఒకరు మృతి చెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపాడు మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ ఉడ్‌యార్డు కాలనీలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది.కోరెం తిరుపతయ్య(25) లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ రైతు పత్తి పంటకు పురుగుల మందు పిచికారి చేసేందుకు వెళుతు న్నాడు. గురువారం మందు పిచికారీ చేసిన అనంతరం ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు. భార్య నాగమణి పుట్టింటికి వెళ్లటంతో ఈవిషయం ఎవరికీ చెప్పలేదు. అనంతరం భార్య వద్దకు వెళ్లాడు. గురువారం అధికంగా వాంతులు, విరోచనాలు కావడంతో అక్కడి నుంచి చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు.వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పటంతో మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రి కొత్తగూడెం తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఎనిమిది సంవత్సరాల పాప ఉంది. మృతుడి కుటుంబాన్ని పలువురు పరామర్శించి సానుభూతిని తెలిపారు.

తొమ్మిదిమంది మందుబాబులపై కేసు

కొత్తగూడెంక్రైం: కొత్తగూడెంలో అర్ధ రాత్రులు మద్యం సేవించి వాహనాలు నడిపిన తొమ్మిది మందిపై కేసులు నమో దు చేసినట్లు ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఎస్పీ అంబర్ కిషోర్ ఝా, డీఎస్పీ సురేందర్‌రావు ఆదేశాల మేరకు గురువారం రాత్రి సూపర్ బజారు సెంటరు లో బ్రీత్‌ఎనలైజర్‌తో తనిఖీ నిర్వహించారు. 9మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వీరిపై కేసు నమెదు చేసినట్లు వివరించారు. తనిఖీల్లో ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ పాల్గొన్నారు.



డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ

దబ్బనూతల గిరిజనుడు.. ఆదిలాబాద్‌లో అదృశ్యం

దుమ్ముగూడెం: మండలంలోని దబ్బనూతలకు చెందిన గిరిజనుడు తామ జోగారావు బుధవారం తప్పిపోయాడు. ఈనెల 16న క్రైస్తవ మహాసభలకు ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లికు భార్య, పిల్లలతో వెళ్లాడు. అక్కడ కనిపించకుండా పోయాడు. సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. దబ్బనూతల నుంచి ఆరుత్రితో వెళ్లగా, అందరూ తిరిగివచ్చారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు భార్య జయలక్ష్మి తెలిపారు.

సారా కేసులో ఆరుగురి అరెస్టు

భద్రాచలంటౌన్: సారా అమ్ముతున్న ఘటనలో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఆదర్శనగర్, అశోకనగర్, రెవెన్యూ కాలనీ, జగదీష్ కాలనీ, చప్టా దిగువ, శిల్పినగర్ కొర్రాజులగుట్ట, రాజుపేట, ఎఎంసీ కాలనీల్లో సారా అమ్ముతున్నారు. వీరిని భద్రాచలం ఎక్సైజు శాఖ అధికారులు అరెస్టు చేశారు. వీరినుంచి 26లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ ఎక్సైజు దాడుల్లో ఎక్సైజు సీఐ ఎల్. జయశ్రీ, ఎస్సై పి.శైలజ, హెడ్ కాని స్టేబుల్ టి.వీరబాబు, ఎడ్డీ ఆలీం, పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గృహోపకరణలు దగ్ధం

- మరో నాలుగు టీవీలు
- కోయరంగాపురంలో ఘటన

అశ్వారావుపేట రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో పిడుగుపడటంతో 60విద్యుత్తు మీటర్లు, నాలుగు టీవీలు, గృహోపకరణాలు ధ్వంసమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. పలు గ్రామాల్లో ఉరుములతో వర్షం పడగా కోయరంగాపురం గిరిజన గ్రామంలో శుక్రవారం ఉదయం పిడుగు పడింది. గ్రామానికి దగ్గర్లోని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో పిడుగు పడగా గ్రామంలో దాదాపు అరవై వరకు విద్యుత్తు మీటర్లు కాలిపోయాయి. మరో నాలుగు టీవీలు, గృహోపకరణాలు దెబ్బతిన్నాయి. రూ. లక్షల్లోనే నష్టం వాటిల్లింది. గ్రామంలోని పాఠశాలలో గల విద్యుత్తు మీటరు కాలిపోవటంతో మంటలు చెలరేగాయి. గ్రామంలోని ఓ పాఠశాలలో మీటరు కార్యాలయంలో కాకుండా వేరే గదిలో ఉండటంతో మంటలు చెలరేగి విద్యార్థులు ఆడుకునే వస్తువులు పూర్తిగా దహనం అయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న అనంతారం కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్‌లాల్, ఎస్‌సీఆర్పీ కంగాల వీరభద్రం పాఠశాలకు వెళ్లి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.



పాఠశాలలో కాలిపోయిన విద్యుత్ మీటరు

వర్షానికి కూలిన ఇల్లు

- ఒకరికి గాయాలు

అశ్వారావుపేటరూరల్: వర్షాల కారణంగా మండల పరిధిలోని నారంవారిగూడెంలో తెల్లమేకల రమణ ఇల్లు కూలింది. మండలంలో గురువారం రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా జల్లులు పడుతున్నాయి. ఈ తరుణంలో గ్రామానికి చెందిన రమణ ఇల్లు వర్షపు జల్లులకు తడిచి సాయంత్రం కూలిపోయింది. ప్రమాద సమయంలో రమణ అత్త రాములమ్మకు స్వల్పగాయాలయ్యాయి. రమణ కూలి పనులకు వెళ్లారు. ప్రమాదంలో సుమారుగా రూ.50వేల వరకు నష్టం వాటిల్లినట్టు బాధితురాలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ముత్యాలంపాడు,(ములకలపల్లి): పంచాయతీ అధికారులు జారీ చేసిన కూపన్లపై పరిధికి మించి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఐ ఎల్. రవీందర్ ముత్యాలంపాడు వెళ్తుండగా అక్కడ వాగు నుంచి రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాయి. డ్రైవర్లు పద్దం రాజు, వెలకం నాగరాజును ఎస్ఐ ప్రశ్నించగా పంచాయతీ అధికారులు జారీ చేసిన కూపన్లు చూపారు. ఒకే కూపన్‌పై రోజంతా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నందుకు ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవీందర్ హెచ్చరించారు.

టిప్పర్‌ను ఢీకొన్న కారు

- 16 మందికి స్వల్ప, ఇద్దరికి తీవ్రగాయాలు
- బాధితులు సూర్యాపేట జిల్లా వాసులు

నేలకొండపల్లి: మండల పరిధిలోని తిరుమలాపురం సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రోడ్డు పక్కన కంకర లోడుతో ఆగి ఉన్న టిప్పర్‌ను శుక్రవారం రాత్రి ఓ వాహనం ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా 14మందికి స్వల్పంగా గాయాలైనాయి. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం లింగగిరికి చెందిన వారు తుఫాన్ వాహనంలో తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో నిశ్చితార్థానికి వెళ్లారు. వేడుక ముగిసిన అనంతరం రాత్రికి తిరుగు ప్రయాణమై లింగగిరికి వెళుతున్నారు. ఈక్రమంలో నేలకొండపల్లి మండలం తిరుమలాపురం సమీపంలో రోడ్డు పక్కన ఆగిఉన్న టిప్పర్‌ను వెనుక నుంచి వీరి వాహనం ఢీకొట్టింది. దీంతో తుఫాన్‌లో ఉన్న కందరబోయిన వీరబాబు, ఈదె వీరబాబులు తీవ్రంగా గాయపడగా శీలం భూలక్ష్మి, కీసర రామకృష్ణ, జొన్నగడ్డ సైదమ్మ, యార్ల పాపయ్యలకు ఒక మోస్తరు గాయాలయ్యాయి. వాహనంలో ఉన్న మిగిలిన 10 మందికి గాయాలైనాయి. గాయపడ్డ వారిని చికిత్స కొరకు తొలుత నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాధమిక చికిత్స చేవారు. అనంతరం రెండు 108 అంబులెన్సుల్లో మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. నేలకొండపల్లి ఎస్ఐ కేసు నమోదు చేశారు.



ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొన్న తుఫాన్, చికిత్స పొందుతున్న బాధితులు



దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	05


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	19
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

హైవే పనులను త్వరితగతిన చేపట్టండి

● ఖమ్మం - సూర్యాపేట, ఖమ్మం - అశ్వారావుపేట రహదారులపై తుమ్మల సమీక్ష
● నేషనల్ హైవే అథారిటీ అధికారులతో హైదరాబాద్‌లో భేటీ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

ఖమ్మం - సూర్యాపేట, ఖమ్మం - అశ్వారావుపేట మధ్య చేపట్టే జాతీయ రహదారుల పనులను త్వరితగతిన చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులతో శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఈ జాతీయ రహదారి నిర్మాణం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడు తుందని, ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందన్నారు. ప్రాధాన్యం కలిగిన ఈ రహదారి పనులను సత్వరం పూర్తిచేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ రహదారి వెంట పట్టణాలకు అవసరమైనచోట బైపాస్‌లు నిర్మించాలని, తద్వారా ప్రజలకు ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. హైవే అథారిటీ నిబంధనల ప్రకారం భూసేకరణ రహదారి నిర్మాణం ఖర్చుల విషయంలో కొన్ని నిబంధనలున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. అవసరమైతే తాను కేంద్ర మంత్రితో మాట్లాడి నిధుల కేటాయింపు ఎక్కువ జరిగేలా చర్యలు తీసుకుంటానని తుమ్మల అధికారులతో పేర్కొన్నారు.



నేషనల్ హైవే అథారిటీ అధికారులతో హైదరాబాద్‌లో సమీక్షిస్తున్న తుమ్మల

సంక్షేమానికే మద్యం ఆదాయం

80పోస్టుల భర్తీకి చర్యలు● రాష్ట్రంలో కొత్తగా ఐదు ఐఎంఎల్ డిపోల నిర్మాణం: రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

వైరా: రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికే ఖర్చుచేస్తున్నామని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ జి.దేవీప్రసాద్ తెలిపారు. ఖమ్మంజిల్లా వైరాలోని ఐఎంఎల్ డిపోను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం విషయంలో ప్రతి ఒక్కరికి చిన్నచూపు ఉందని అయితే మద్యం విక్రయాల ద్వారా వచ్చే ప్రతిపైసాను సంక్షేమం, అభివృద్ధి కోసం ఖర్చుచేస్తున్నామని వివరించారు. సన్నబియ్యం, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం తదితర సంక్షేమ కార్యక్రమాలు వాటిలో భాగమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త ఐదు ఐఎంఎల్ డిపోలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సిద్ధిపేటలో ఐఎంఎల్ డిపోను నిర్మించి ప్రారంభించామని పేర్కొన్నారు. కొత్తగూడెంలో ఐఎంఎల్ డిపో నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ పూర్తయిందన్నారు. సూర్యాపేట, నాగర్‌కర్నూల్, హైదరాబాద్‌లో కొత్తగా ఐఎంఎల్ డిపోలు నిర్మిస్తామని వివరించారు. బేవరేజెస్ కార్పొరేషన్‌లో ఖాళీగా ఉన్న 80 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆమేరకు ఈభర్తీకి సంబంధించి వివరాలను పంపించామన్నారు. తెలంగాణ, ఏపీలో ఉద్యోగాల పంపిణీ పరిష్కారం కాలేదని దాంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఈ విషయంలో కేంద్రం చోద్యం చూస్తుందని కమలనాథ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు ఉద్యోగుల పంపిణీ ప్రక్రియ సాగటం లేదన్నారు. ఇది తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా లేదని దుయ్యబట్టారు. సమైక్య రాష్ట్రంలో మద్యం వలన ఆదాయం ఉన్నప్పటికీ ఐఎంఎల్ డిపోలకు అవసరమైన గోదాములు నిర్మించలేదని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రంలోని 18ఐఎంఎల్ డిపోల్లో అవసరమైన గోదాములు, కనీస సౌకర్యాలు కల్పిస్తూ నిర్మాణాలు చేస్తున్నామని వివరించారు. 30ఏళ్లుగా బేవరేజెస్ కార్పొరేషన్‌లో పదోన్నతులు లేవని ఇప్పుడు అర్హులైన వారికి ఉద్యోగోన్నతులు కల్పిస్తామని పేర్కొన్నారు. హమాలీల కోసం సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి వారికి సంక్షేమ కార్యక్రమాలు, బీమా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మానవీయకోణంలో ఉద్యోగుల జీతభత్యాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డిపోలో రూ.2.56కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎస్టిమేట్ ప్రకారమే పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవీప్రసాద్

జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం

హెవీవాటర్ బోర్డు చైర్మన్ ఏఎన్ వర్మ

అశ్వాపురం: జీవకోటి మనుగకు మొక్కలే ప్రధాన ఆధారమని హెవీ వాటర్‌బోర్డు(ముంబాయి) చైర్మన్ ఏఎన్ వర్మ అన్నారు. శుక్రవారం మణుగూరు హెవీవాటర్‌ప్లాంటు సందర్శనకు వచ్చిన ఆయన గౌతమీనగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే సరియైన మార్గమన్నారు. పరిశ్రమలలో నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించడానికి ఆయా ప్రదేశాల్లో గ్రీన్‌బెల్టును విధించుకోవాలన్నారు. హెవీవాటర్ ప్లాంట్లో చేపడుతున్న స్వచ్ఛ భారత్ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. అనంతరం హెవీవాటర్‌ప్లాంటును సందర్శించారు. శర్మ ఆగస్టు చివరి వారంలో పదవీ విరమణ చేయడ నుండటంతో ప్లాంటులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్లాంటు అధికారులు, ఉద్యోగులు ఆయనకు సన్మానించారు. కార్యక్రమంలో హెవీవాటర్‌బబోర్డు(ఆపరేషన్స్) డైరెక్టరు శేషసాయి, మణుగూరు ప్లాంటు జీఎం జితేంద్ర శ్రీవాస్తవ, డీజీఎంలు అరుణ్‌బోస్, ఏడీఎంవో డీకే బోస్, సీఏవో అంజనీకుమార్ పలు ఉద్యోగ సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న బోర్డు చైర్మన్



జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........
2. SGNI ▸..........
3. FTLI ▸..........
4. CPYO ▸..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........
2. వేశంమాస ▸..........
3. కాగారారం ▸..........
4. వాదేయంల ▸..........

చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day





స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్


టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!

రంగులు అద్దండి



క్రాస్ వర్డ్

music editing sound reports voice weather sports announce





జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

హై 'టెన్షన్'



నగరంలోని ఓ వీధిలో జనవాసాల మధ్యనే హైటెన్షన్ విద్యుత్ తీగలు

- మృత్యుపాశాలుగా కరెంటుతీగలు
- విద్యుదాఘాతంతో మృత్యువాత పడుతున్న ప్రజలు
- మూడేళ్లలో 65 ప్రమాదాలు

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

విద్యుత్ లేనిదే ఏ పనీ పూర్తి కాని పరిస్థితి. ఇళ్లు, ఫ్యాక్టరీలు, పొలాలు.. ఇలా ప్రతీ రంగంలోనూ కరెంట్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే ఈ విద్యుత్ వల్ల ఎంత ఉపయోగం ఉందో... నష్టం కూడా అంతే స్థాయిలో ఉంది. ఇళ్లల్లో వెలుగులు అందించే ఆ కరెంటు.. కొన్ని ఇళ్లలో విషాదాన్ని మిగులుస్తోంది. ఇళ్లు పొలాల దగ్గర విద్యుత్ తీగలు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ఓ వైపు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, మరోవైపు ప్రజల అవగాహన లోపం పలు ప్రమాదాలకు కారణమవుతోంది. జనవాసాలకు దూరంగా ఉండాల్సిన హైటెన్షన్ వైర్లు ప్రజలను 'టెన్షన్'కు గురిచేస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు కనీస జాగ్రత్తలు పాటించకపోవడం కారణంగానే కరెంటు తీగలు కాటేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

నగరాల్లో ఇళ్లకు దగ్గరలో...

విద్యుత్ లైన్ల ఏర్పాటులో ఎన్నో జాగ్రత్తలు పాటించాలి. నగరాలు, పట్టణాల్లో అయితే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యుత్ లైన్లు వేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న అధికారులు ఇవేమి పట్టించుకోకుండా ఇష్టారీతిన స్తంభాలను పాతించి.. లైన్లు వేయించారన్న విమర్శలున్నాయి. ఖమ్మం నగరంతోపాటుగా ఇతర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఇరుకు వీధుల్లో ఇళ్లకు తగిలేలా విద్యుత్ లైన్లు ఉన్నాయి. జనవాసాలకు దగ్గరగా విద్యుత్ లైన్లు ఉంటే.. వాటికి ప్లాస్టిక్ పైపులను తొడగాలి. అవసరమైతే ఇండ్ల మీద నుంచి వెళ్తున్న లైన్లకు జపాన్ టెక్నాలజీతో రూపొందించిన కరెంటు తీగను ఉపయోగించాలి. కానీ అవేమీ పట్టించుకోవడం లేదని స్పష్టమవుతోంది. వారి నిర్లక్ష్యానికి తోడు భవన నిర్మాణాలు చేపట్టేటప్పుడు యజమానులు కూడా చేస్తున్న తప్పిదాలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

పొలాల్లో విద్యుత్ లైన్లు..

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసే లైన్లు కూడా ఇష్టారీతిన ఉన్నాయి. వాటిని ఏర్పాటు చేసే సమయంలో ఇష్టారీతిన వ్యవహరించడంతో స్తంభాలు, తీగలు కొద్దిపాటి గాలులు, వర్షాలకు ఒరిగిపోతున్నాయి. వ్యవసాయ మోటార్ల వద్ద ఏర్పాటు చేసే లైన్లలో నిబంధలను పాటించకపోవడంతో పొలాలకు నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రైతులు మృత్యువాత పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అస్తవ్యస్తంగా మారిన విద్యుత్ లైన్లు తరచుగా ప్రజల ప్రాణాలను బలిగొంటున్నా ట్రాన్స్‌కో అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు లేకపోవు. ఎప్పటికప్పుడు విద్యుత్‌లైన్ల దెబ్బతిన్న చోట తిరిగి వాటిని పునరుద్ధరించకుండా పాత లైన్లనే కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కోటిన్నర వరకు పరిహారం...

2015 నుంచి ఇప్పటి వరకు విద్యుత్ షాక్‌తో చనిపోయిన మనుషులు, పశువులకు సంబంధించి రూ.కోటిన్నర వరకు పరిహారం చెల్లించారు. 2015-16లో సంవత్సరంలో 15 మంది విద్యుత్‌షాక్‌తో చనిపోగా వారిలో 12మందికి సంబంధించి పరిహార ప్రతిపాదనలు పంపారు. వారిలో ఇప్పటివరకు కేవలం ఆరుగురికి మాత్రమే రూ.16లక్షల పరిహారం చెల్లించారు. ఆ ఏడాది మొత్తం ప్రమాదాల్లో గాయపడిన వారు ఒక్కరే ఉన్నారు. ఆ ఏడాది మొత్తం 199 పశువులు చనిపోగా వాటిల్లో 163 పశువులకు సంబంధించి ప్రతిపాదనలు పంపారు. అందులో ఇప్పటివరకు 145 పశువులకు రూ.30 లక్షల 36వేలు పరిహారం చెల్లించారు. 2016-17 సంవత్సరంలో 38మంది విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా ఇప్పటివరకు 18మందికి సంబంధించి ప్రతిపాదనలు పంపారు. కాగా వారిలో 14మందికిగాను రూ.56లక్షల పరిహారం చెల్లించారు. కాగా 2016-17కు సంబంధించి ఇద్దరు మాత్రమే విద్యుత్‌షాక్‌తో గాయపడ్డారు. ఈ ఏడాదిలో మొత్తం 192 పశువులు చనిపోగా 182 పశువులకు సంబంధించి ప్రతిపాదనలు పంపారు. అందులో 144 పశువులకుగాను రూ.55లక్షల62వేల పరిహారం చెల్లించారు. 2017-18కు సంబంధించి ఇప్పటివరకు 78పశువులు మృత్యువాత పడ్డాయి. వాటిల్లో 41పశువులకు ప్రతిపాదనలు పంపగా ఇప్పటి వరకు 8పశువులకుగాను రూ.3లక్షల20వేలు పరిహారం చెల్లించారు. కాగా ఈ ఏడాది ఇప్పటివరకు 12 మంది మృత్యువాత పడ్డారు.

ఒకేరోజు నలుగురు మృత్యువాత...

గత నెల 18న ఒకేరోజు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నలుగురు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన కలవరం రేపింది. ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలోని ఎర్రబంజర గ్రామంలో ఓ వ్యక్తి గేదెలను పొలంలో మేపేందుకు ఉదయాన్నే వెళ్తుండగా పొలంలో తెగిపడి ఉన్న త్రీఫేజ్ వైరు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. ఖమ్మం నగరంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న ఓ మహిళ.. తామకు అద్దెకు ఉంటున్న ఇంటిపై దుస్తులు ఆరేస్తున్న సమయంలో అక్కడ ఉన్న విద్యుత్ వైరు తగిలి మృతిచెందింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బూర్గంపాడు మండలంలోని సారపాక, అంజనాపురం గ్రామాల్లో రెండుసంవత్సరాల బాలుడు, ఓ మహిళ మృతి చెందారు. ఇలా పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా విద్యుత్ షాక్‌తో ప్రజలు మృత్యువాత పడుతున్నారు. కాగా ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్థలాన్వేషణ...?

- ఎన్నెస్పీ స్థలంలో సమీకృత కలెక్టరేట్ నిర్మాణానికి అడ్డంకులు
- రఘునాధపాలెం వైపా..? వైరారోడ్డు వైపా..?
- సీఎస్ సమావేశానికి హాజరైన కలెక్టర్.. ● నేడు సీఎం భేటీ...

ఖమ్మం కలెక్టరేట్ : సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణానికి జిల్లా అధికారులు స్థలాన్వేషణ చేస్తున్నారు. వాస్తవానికి ప్రస్తుతం నగరంలోని ఎన్నెస్పీ క్యాంపులో బస్టాండుకు కేటాయించిన స్థలానికి ఎదురుగా ఉన్న స్థలాన్ని దాదాపు 26ఎకరాలను కేటాయించారు. కానీ ప్రభుత్వం సమీకృత కలెక్టరేట్ భవననిర్మాణాకి అన్ని జిల్లాలకు ఒకే డిజైన్‌ను రూపొందించింది. ఈ డిజైన్ ప్రకారం ప్రస్తుతం ఉన్న స్థలం అందుకు సరిపోలడంలేదని ఆర్అండ్‌బీ అధికారులు నివేదికలను అందచేశారు. ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ ప్రభుత్వం నిర్ధేశించిన డిజైన్ ప్రకారం ఆ స్థలం సరిపోవడం లేదని తేల్చి చెప్పారు. దీంతో కొత్తగా ప్రభుత్వ స్థలం కోసం కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ అన్వేషిస్తున్నారు.

స్థలం ఎటు వైపు...?

ప్రభుత్వం రూపొందించిన సమీకృత కలెక్టరేట్ నిర్మాణానికి కనీసం 25నుంచి 30 ఎకరాల స్థలం అవసరం ఉంటుందని అధికారుల అంచనా. ఈ మేరకు ఎన్నెస్పీ స్థలం అనుకూలంగా లేకపోవడంతో ప్రభుత్వ స్థలం కోసం కలెక్టర్ ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు రఘునాధపాలెం మండలంలోని ఇల్లెందు రోడ్డు సమీపంలో ఓ ప్రైవేటు పెట్రోలు బంక్ సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. దీనితో పాటు వైరా రోడ్డు పరిధిలోని ఎస్సార్ గార్డెన్స్ సమీపంలోనూ ప్రభుత్వ స్థలం ఉన్నట్టు గుర్తించారు. అయితే వీటిలో కలెక్టరేట్ భవన నిర్మాణానికి అనువుగా ఏది ఉంటుందనేది ఇంకా నిర్ణయించాల్సి ఉంది. దీనికోసం చర్చోప చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. ప్రజలకు అనుగుణంగా ఉండే స్థలంలో కలెక్టరేట్ నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

సీఎస్, సీఎం సమావేశాల్లో చర్చకు...

హైదరాబాద్‌లో శుక్ర, శనివారాల్లో సీఎస్ ఎస్పీ సింగ్, ఆదివారం సీఎం కేసీఆర్ కలెక్టర్లతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందుకు గాను కలెక్టర్ లోకేష్‌కుమార్ శుక్రవారం హైదరాబాద్ వెళ్లారు. ఈ క్రమంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సమీకృత కలెక్టరేట్ స్థలం విషయాన్ని వివరించారని, శనివారం జరిగే సమావేశంలోనూ చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని భూ రికార్డులు, భూసేకరణ, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ తదితర అంశాలపై సమీక్షించనున్నట్లు సమాచారం. అయితే ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించే సమావేశంలోనూ కలెక్టరేట్ భవన నిర్మాణంతో పాటు వివిధ అంశాలపై సీఎంకు కలెక్టర్ నివేదించనున్నట్టు తెలిసింది.

తుమ్మలకు రేణుకాచౌదరి

పరామర్శ

ఖమ్మంటౌన్: ఇటీవల అనారోగ్యానికిగురైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి పరామర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తుమ్మల నివాసానికి వెళ్లిన రేణుకాచౌదరి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.



తుమ్మలను పరామర్శిస్తున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

లక్ష్మీ తాయారు

అమ్మవారికి పుష్పార్చన



పూలు తీసుకొస్తున్న ఈవో

భద్రాచలం: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి కొలువుదీరిన చోట లక్ష్మీతాయారు అమ్మవారికి భక్తి ప్రపత్తులతో పుష్పార్చన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులను, మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ మూర్తులను మేళతాళాలతో నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన నిర్వహించారు. కార్యక్రమంకు భారీగా మహిళలు తరలివచ్చి తిలకించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె. ప్రభాకర శ్రీనివాస్ దంపతులు, దేవస్థానం ప్రధాన అర్చకులు పొడిచేటి జగన్నాధాచార్యులు, పొడిచేటి సీతారామానుజాచార్యులుపాల్గొన్నారు.

రెండు కిలోల బంగారం చోరీ..?

- ఖమ్మం బస్టాండ్‌లో అపహరణకు గురైన ప్రయాణికుడి బ్యాగు
- అందులో భారీగా జీరో బంగారం..!

ఖమ్మం క్రైం: బస్సులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి బ్యాగు సినీ ఫక్కీలో చోరీకి గురైంది. శుక్రవారం ఖమ్మం నగరంలోని బస్టాండ్‌లో చోటు చేసుకున్న ఈ ఘటనలో సుమారు రెండు కిలో బంగారం చోరీకి గురైనట్లు స మాచారం. బాధితుడు మాత్రం రూ. 1.50 లక్షల నగదు చోరీకి గురైందని మాత్రమే ఫిర్యాదు చేయటం గమనార్హం. బాధితుడు జీరో వ్యాపారం చేస్తున్న కారణంగా పోగొట్టుకున్న బంగారానికి సంబంధించి అధికారికంగా ఫిర్యాదు చేయనట్లు తెలిసింది.. కాగా ఈవిషయమై పోలీసులు రహస్యంగా విచారిస్తున్నట్లు తెలిసింది.. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన సంఘవి జితేందర్ ఖమ్మంలో పాత బంగారం కొనుగోలు చేసి రాజమండ్రిలో నగలు తయారు చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం ఖమ్మం నుంచి రాజమండ్రి వెళ్లేందుకు బస్సు ఎక్కి కూర్చున్నాడు. బస్సు ఇంకా కదలక పోవడంతో ఏదో ఆలోచనల్లో ఉన్న అతను తన వెంట ఉన్న బ్యాగ్‌ను కాళ్ల వద్ద పెట్టుకున్నాడు.. కాగా కొద్ది సేపటి తరువాత చూడగా ఆ బ్యాగు కనిపించలేదు. బస్సులో అన్ని చోట్లా వెతికినా ఫలితం లేక పోవటంతో పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు బంగారానికి సంబంధించి అధికారిక లెక్కలేవీ లేకపోవడంతో రూ. 1.50లక్షల నగదు చోరీకి గురైనట్లు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

భర్త వేధిస్తున్నాడని మహిళ ఫిర్యాదు

ఖమ్మం క్రైం: భర్త తనను వేధిస్తున్నాడని ఓ మహిళ టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో ఉండే బాణోత్ కవిత తన భర్త సిద్దార్థ తనను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. తన భర్తకు ముందే వివాహం అయినా అది దాచి పెట్టి తనను 2012లో వివాహం చేసుకున్నాడని, 2013 నుంచి అదనపు కట్నం కోసం తనను వేధిస్తున్నాడని పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'గొర్రెలకు బీమా చెల్లించాలి'

బోనకల్: ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చిన గొర్రెలకు బీమా సౌకర్యం కల్పించాలని గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నాగేశ్వరావు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీచేసిన గొర్రెలు మృతి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చనిపోయిన గొర్రెలకు సంబందించి రైతులకు జిల్లాలో ఇంతవరకు బీమా అందలేదన్నారు. చిరునోము ల,పెద్ద బీరవల్లి గ్రామాలలో ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలలో 14జీవాలు చనిపోవడం జరిగిందన్నారు. ఉభయగోదావరి జిల్లాల నుంచి తీసుకొస్తున్న గొర్రెలు అనారోగ్యంగా ఉన్నాయని తెలిపారు. పంపిణీచేసిన తరువాత గొర్రెలకు వైద్యసేవలు అందించేందుకు పశువైద్యశాలలో మందుల కొరత ఉందన్నారు. ప్రభుత్వం గొర్రెలు పంపిణీ చేసిన సమయంలో సంచార పశువైద్యశాలల ద్వారా వైద్యసేవలందిస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో అమలు కాకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో నాయకులు చింతలచెర్వు కోటేశ్వరావు, మర్రి తిరుపతిరావు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎమ్మార్ టీకా

ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాక్సిన్ వేసిన వైద్యశాఖ అధికారులు



మధిర మండలంలో చిన్నారులకు టీకా వేస్తున్న వైద్యాధికారి బాలాజీ, ఎర్రుపాలెం, బోనకల్లుఓ విద్యార్థులకు టీకా వేస్తున్న దృశ్యం

మధిర టౌన్: మధిర మండలంలో శుక్రవారం వివిధ పాఠశాలల్లో 1019 మంది చిన్నారులకు రుబెల్లా, ఎంఆర్ టీకా వేసినట్టు మాటూరుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాలాజీ తెలిపారు. రెండోరోజు మండలంలోని సిరిపురం, నిధానపురం, దెందుకూరు, చిలుకూరు, మడుపల్లితోపాటు మధిర పట్టణంలో మూడు పాఠశాలలు కలిపి మొత్తం 1019 మంది చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా టీకా వేసినట్టు ఆయన తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మీజిల్స్-రుబెల్లా టీకా వల్ల ప్రాణాంతకమైన వ్యాధులను నివారించవచ్చునని, వీటివల్ల ఎటువంటి దుష్ఫలితాలు ఉండవని, 9నెలల నుంచి 15సంవత్సరాల్లోపు పిల్లలందరూ వేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో పద్మావతి, హెల్త్ సూపర్ వైజర్లు దానయ్య, బాబూరావు, భాస్కర్‌రావు, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో: మండలకేంద్రమైన ఎర్రుపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సర్పంచ్ గుర్రాల విజయ ఎంఈవో మురళీ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం తట్టు, రుబెల్లా నివారణ టీకాలను ప్రారంభించారు. బనిగండ్లపాడు వైద్యసిబ్బంది తరగతుల వారీగా విద్యార్థులకు టీకాలువేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ తొమ్మిది నెలలనుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పనిసరిగా ఈటీకాలు ఇప్పించాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులందరికీ టీకా అందేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ప్రసన్నకుమారి, ఏఎన్‌యంలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బోనకల్‌లో: మండలంలోని పది పాఠశాలల్లో 725మంది చిన్నారులకు శుక్రవారం ఎంఆర్ టీకాలను వేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ పిల్లలకు తప్పకుండా రుబెల్లా టీకాను వేయించుకోనే విధంగా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో శ్రీనివాసరావు, స్వర్ణలత,రాజ్యలక్ష్మి, రాజశేఖర్ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరించాలి: ఎంపీ



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ శ్రీనివాసరెడ్డి

ముదిగొండ: పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరించాలని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యడవల్లి, బాణాపురం, సువర్ణాపురం గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బంగారు తెలంగాణ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్‌యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ వైస్‌చైర్మన్ అనంత్ రెడ్డి, సర్పంచ్‌లు బత్తుల వీరారెడ్డి, లక్ష్మారెడ్డి, నాయకుడు తోట ధర్మా, విజయడైరీ చైర్మన్ సామినేని హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా పాపన్నగౌడ్ జయంతి

మధిర టౌన్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367జయంతిని శుక్రవారం మధిర పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వర్తకసంఘం కల్యాణ మండపంలో మధిర మండల గౌడసంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. మధిర మండల గౌడసంఘం అధ్యక్షుడు యార్లగడ్డ నర్సింహారావు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు వంగాల రామకోటిగౌడ్, యార్లగడ్డ రమేష్, పరమయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి

- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో ఆల్బర్ట్



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో ఆల్బర్ట్

మధిర: మండలంలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలను నెలాఖరులోపు పూర్తిచేయాలని ఎంపీడీవో పి.ఆల్బర్ట్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని రాయపట్నం గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇంకా నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లకు ఐకేపీ ద్వారా మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్టు వివరించారు. అంతేకాకుండా నిర్మాణం పూర్తిచేసుకున్న వారికి డబ్బులను వెంటనే అందజేస్తున్నామన్నారు. లబ్ధిదారులు ఈఅవకాశాన్ని వినియోగించుకొని మంజూరైన మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. గ్రామంలో 120 మంది లబ్ధిదారులకుగాను 90మంది నిర్మాణం పూర్తిచేసుకున్నారని, మిగిలిన 30 మంది కూడా నిర్మాణాలు పూర్తిచేసుకొనేలా కృషిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొమ్మకంటి హరిబాబు, ఈవోఆర్డీ పి.రాంబాబు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చింతకానిలో: గ్రామాలలో ప్రతిఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని స్థానిక ఎంపీడీవో నవాబ్‌పాషా తెలిపారు. మండల పరిధిలోని కోమట్లాగూడెం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈసందర్భం గా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పా టుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించుకోవడంవల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.12వేలు అందిస్తుందని వివరించారు. ఈకార్యక్రమం లో సర్పంచ్ ప్రమీల, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు మధిరలో రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీలు

మధిర: ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 19వతేదీ శనివారం ఉదయం 10గంటలకు మధిర రీక్రియేషన్‌క్లబ్ కల్యాణ మండపంలో రాష్ట్రస్థాయి డ్యాన్స్ అండ్ టాలెంట్‌వార్ పోటీలు నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్షుడు గోకర్ల చంద్రం, కోశాధికారి శ్రీధర్ తెలిపారు. ఈ పోటీలను ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారన్నారు. గెలుపొందిన వారికి రూ.5,116 ప్రథమ, ద్వితీయ రూ.3,116, తృతీయ రూ.2,116 ఇవ్వటం జరుగుతుందన్నారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాలుగా బహుమతులను అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న కళాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకొనే అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

రసాభాసగా సామాజిక తనిఖీ

అధికారులకు ఫిర్యాదుచేసిన నాయకులు

ఎర్రుపాలెం: మండలంలో రెండువేల పదహారు, పదిహేడు సంవత్సరంలో అన్ని గ్రామాలలో జరిగిన ఈజీఎస్ నిధులనుంచి ఖర్చు చేసిన లెక్కలపై గురువారం ఎర్పాటు చేసిన సామాజిక తనిఖీ రసాభాసగా మారింది. ఆయాగ్రామాలలో పనులు చేయకుండానే అధికారపార్టీ నాయకులు పనులు జరిగినట్టుగా రికార్డు చేయించారని అధికారులకు ఫిర్యాదుచేశారు. కేవలం తమకు అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే మస్టర్లు వేసి ఇతర పార్టీల కూలీలకు సాధ్యంకాని పనులు చెబుతూ ఫిల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీవో కృష్ణ కార్యాలయంలో కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కావాలంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకున్నా తనకేమీకాదని అంటున్నారని 'ఆంధ్రజ్యోతి' వద్ద మొరపెట్టుకున్నారు. ఇటువంటి అధికారులకు కొమ్ముకాసే సామాజిక తనిఖీలు ఎందుకని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చావా అరుణ, జట్పీటీసీ సభ్యుడు ఆంకసాల శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాస్, అదనపు పీడీ భానుమతి, పీడీ ఇందుమతి, ఈజీఎస్ విజిలెన్స్ అధికారి భానుప్రియ, ఎస్ఆర్‌పీ వెంకన్న, ఏపీవో కృష్ణ, గ్రామ సెక్రటరీలు నరేష్, సునీతా, హరీ, సిబ్బంది పాల్గొన్నారు.



ఈజీఎస్ సామాజిక తనిఖీలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

సినిమాలు

మధిర

• శాంతి	జయ జానకీ నాయక
• శ్రీలక్ష్మీ శ్రీనివాస	నేనే రాజు.. నేనే మంత్రి
• వాసవి	లై

మొక్కల్లో పోషక లోపాలపై రైతులకు అవగాహన

వైరా: మొక్కల్లో కన్పించే పోషక లోపాల లక్షణాలపై వ్యవసాయ శిక్షణ విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని దాచాపురంలో శుక్రవారం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శిక్షణ విద్యార్థినులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. పత్తి, వరి మొక్కల్లో పోషక లోపాల గురించి వివరించారు. యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పత్తిలోని పలురకాల పోషక లోపాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు అనూష, ఇస్రా, జ్యోత్స్న, మౌనిక, నివేదిత, ప్రణయ పాల్గొన్నారు.

సకాలంలో నిర్మాణాలు పూర్తిచేయాలి

అంచనాలు దాటొద్దు: రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

వైరా: వైరాలోని ఉమ్మడి ఖమ్మంజిల్లాకు చెందిన ఐఎంఎల్ డిపోను శుక్రవారం రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ సందర్శించి పరిశీలించారు. డిపోలో రూ.2.56కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎస్టిమేట్‌కు భిన్నంగా ఇక్కడ నిర్మాణాలు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్‌శాఖ అధికారులు చేస్తున్న ప్రయత్నాల గురించి విలేకరులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో ఆయన స్పందించి అక్కడే ఉన్న ఇంజనీరింగ్ అధికారిని ఎస్టిమేట్‌కు భిన్నంగా నిర్మాణాలు ఎందుకు చేయాల్సి వస్తుందని ప్రశ్నించారు. అలాంటిదేమీ లేదు, ఎస్టిమేట్ ప్రకారమే నిర్మాణాలు పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారి సమాధానమిచ్చారు. ఎస్టిమేట్ ప్రకారం రూ.45లక్షలతో చేపట్టిన ప్రహరీగోడను తొమ్మిదిఅంగుళాలతో కాకుండా నాలుగు అంగుళాలతో అలాగే ఆరుఅడుగుల ఎత్తును మూడు అడుగులకు తగ్గించి నిర్మించేందుకు ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న నిర్ణయాలపై ప్రముఖంగా ఫిర్యాదులొచ్చాయి. ప్రహరీని పటిష్టంగా ఎస్టిమేట్ ప్రకారం నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారికి స్పష్టం చేశారు. ఆతర్వాత అక్కడ జరుగుతున్న గోదాముల మరమ్మతులు, మద్యం నిల్వలను పరిశీలించారు. ఐఎంఎల్ డిపో అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. అనంతరం హరితహారంలో భాగంగా ఎమ్మెల్యే మదన్‌లాల్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగోన్నతి కల్పించాలని కోరుతూ మహిళా కార్మికులు, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హమాలీలు వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవీప్రసాద్‌ను ఎమ్మెల్యే మదన్‌లాల్ సత్కరించారు. కార్యక్రమంలో ఐఎంఎల్ డిపో ఇన్‌చార్జ్ మేనేజర్ ఆనంద్, సూపర్‌వైజర్ చావా రాధాకృష్ణ, వైస్‌ఎంపీపీ తన్నీరు జ్యోతి, ఎంపీటీసీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వరరావు, వర్తకసంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, బేవరేజెస్ కార్పొరేషన్ ఏఎస్‌వో శ్యామ్ కుమార్, టీఎన్‌జీవోస్ జిల్లా నాయకుడు గంగరాజు పాల్గొన్నారు.





ఐఎంఎల్ డిపోలో మొక్క నాటుతున్న దేవీప్రసాద్, మదన్‌లాల్, గోదాములో మద్యం నిల్వలు పరిశీలిస్తున్న చైర్మన్, వినతిపత్రం ఇస్తున్నహమాలీలు

సినిమాలు

వైరా- వాసవీ
జయ జానకీ నాయక
ఏన్కూరు- లక్ష్మీనరసింహా
ఫిదా

వైరా మండల సమాచారం

వైరా డీఎస్పీ	9440904880
వైరా సీఐ	9440795338
వైరా ఎస్‌ఐ	9490594209
తహసీల్దార్	9849906086
ఎంపీడీవో	9440906925
పీఆర్‌ఐడీఈఈ	9490852382
పీఆర్ ఏఈఈ	9440584619
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ	8008502324
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9701364003
నీటిపారుదలశాఖ ఏఈఈ	9550216346
ఎక్సైజ్ సీఐ	9440902673
వైరా ఎంవీఐ	9848528609
సబ్‌ట్రెజరీ	8749-251004
ఏటీవో	7995569671

రెండు లారీలు ఢీ: క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్

కొణిజర్ల: మండల పరిధిలోని తనికెళ్ల సమీపంలో శుక్రవారం ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొన్నాయి. లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఏఎస్‌ఐ తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం వైపు నుంచి కొణిజర్ల వైపు వస్తున్న పైపులలోడు లారీ డ్రైవర్ మహ్మద్ దిల్‌షాద్ (25) రాజమండ్రి నుంచి మంచిర్యాల దగ్గర దేవకూర్‌కు వెళ్తున్న లారీని అతివేగం ఎదురుగా ఢీ కొట్టాడు. దాంతో ఢీకొట్టిన లారీ డ్రైవర్ దిల్‌షాద్ క్యాబెన్‌లో ఇరుక్కుపోయాడు. అతనిని బయటకు తీసి ఖమ్మం తరలించారు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



లారీ క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్



ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ఎమ్మెల్యే

స్పందించిన ఎమ్మెల్యే మదన్‌లాల్

తనికెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్ వెంటనే స్పందించాడు. కారు ఆపి క్యాబిన్‌లో ఇరుకున్న డ్రైవర్‌ను బయటకి తీయడానికి కృషిచేశారు. అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేయడంలో పోలీసులకు సహాయం చేశారు. ఎమ్మెల్యే స్పందనను పలువురు అభినందించారు.

సాయిబాబా మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

వైరా: వైరా సాయినగర్‌లోని శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం, కుంకుమపూజలను వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికి సాయిబాబామందిరం వారే పూజా సామగ్రిని అందించారు. రంగుభట్ల ప్రసాద్‌శర్మ, రాజశేఖరశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబా మందిర అధ్యక్ష, కార్యదర్శులు పొడపాటి నాగేశ్వరరావు, రాయల నారాయణరావు, కోశాధికారి లగడపాటి సత్యనారాయణ, సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, సునీత, మిద్దె సుబ్బారావు, మిట్టపల్లి లక్ష్మీ, కొదుమూరి భాగ్యలక్ష్మీ, నూకల అన్నపూర్ణ పర్యవేక్షించారు.



కుంకుమపూజలో పాల్గొన్న మహిళలు

ఈ రోడ్లపై నడిచేదెలా..?

అధ్వానంగా అంతర్గత రహదారులు ● ఇబ్బందులు పడుతున్న ప్రజలు




టీఎల్‌పేటలో అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారులు

ఏన్కూరు: మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పొలాలకు వెళ్లే రోడ్లు బురదమయంగా మారి నడిచేందుకు కూడీ వీల్లేకుండాపోయాయి. టీఎల్‌పేట గ్రామంలో చెరువుకట్ట వైపు వెళ్లే అంతర్గత రోడ్డు, అదే గ్రామంలోని పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్డు నీళ్లు నిల్చిపోయి బురదతో నిండి నాట్లు వేసేందుకు కూడా అనువుగా మారాయంటే రోడ్ల దుస్థితి అర్థం చేసుకోవచ్చు. చెరువుకట్టవైపు వెళ్లే రోడ్ల గురించి ఆబజారువాసులు పలుమార్లు అధికారుల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండాపోయింది. ఇటీవల ఆబజారువాసులు, కొంతమంది రైతులు కలిసి తమ సొంతఖర్చులతో గ్రావెల్ పోసినప్పటికీ మళ్లీ బురదమయంగా మారి నడిచేందుకు కూడా వీల్లేకపోవడంతో అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ స్పందించి తమకు రోడ్డు మంజూరు చేయాలని ఆబజారువాసులు కోరుతున్నారు. ఇంకా రేపల్లెవాడ, మేడేపల్లి, కేసుపల్లి, పీకేబంజర, పైనంపల్లి తండా తదితర గ్రామాల్లో రోడ్లు కూడా అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.

వైరా, ఏన్కూరులో ఎడతెరిపిలేని వర్షం

వైరా: వైరాలో శుక్రవారం ఎడతెరపి లేకుండా కుండపోతగా భారీ వర్షం కురిసింది. వేకువజాము నుంచే ఈ వర్షం మొదలైంది. పగటిపూట కూడా ఎడతెరపి లేకుం డా భారీ వర్షం కురిసింది. దాంతో ప్రజాజీవనం స్తంభించింది. ప్రజలు రోడ్లపైకి వచ్చే పరిస్థితి కూడా కన్పించలేదు. వైరాలోని రోడ్ల న్నీ జలమయమయ్యాయి. పొలాలన్నీ కూ డా నీళ్లతో నిండిపోయాయి. నెలరోజుల త ర్వాత మళ్లీ ఆస్థాయిలో వర్షం కురిసింది.

ఏన్కూరు: మండలంలో శుక్రవారం ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. ఉదయం పూట భారీ వర్షం కురిసింది. ఆతర్వాత సాయంత్రం వరకు వానజల్లు పడుతూనే ఉంది. దీనిమూలంగా మొక్కజొన్న, పత్తి పొలాల్లో నీళ్లు నిల్చిపోయాయి. చెరువులు, వాగుల్లోకి నీరు చేరింది. ఏన్కూరు ప్రధాన రోడ్డుపై నీళ్లు నిల్చిపోవడంతో వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు.




ఏన్కూరు, వైరాలో వర్ష కురుస్తున్నదృశ్యం

పెసర వర్షార్పణం




వైరా: వైరా మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పెసర పంట వర్షాల వలన తీవ్రంగా దెబ్బతిన్నది. ప్రస్తుతం పెసర పంట కోత దశలో ఉంది. ఈ తరుణంలో శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కుండపోతగా కురిసిన వర్షంతో పెసర సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వ్యవసాయశాఖ గణాంకాల ప్రకారం మండలంలో మూడువేలపై చిలుకు ఎకరాలు వైరా రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వల కిందనే సాగు చేశారు. కూలీల కొరత ఇతరత్రా సమస్యల వలన సకాలంలో పెసరను రైతులు నష్టపోయారు. ఒక్కో రైతు ఎకరాకు పెసర సాగు కోసం రూ.పదివేలకుపైగా ఖర్చుచేశారు. ఈ విషయమై వైరా మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్.పవన్‌కుమార్ మాట్లాడుతూ ఈ వర్షం పెసరపంటకు నష్టం కల్గించే మాట వాస్తవమేనని పేర్కొన్నారు.

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: -------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : --------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **30**
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్‌ఏ/ ఎల్‌ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **80**
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్క్యులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కువ బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్థిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్‌ఐసి పీజీఐఎంఎస్‌ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

తరలివెళ్లిన తారాగణం

ఆడియో వేడుక విజయవంతంతో యూనిట్‌లో ఆనందం



హోటల్‌లో దర్శకుడు పూరి, సంగీత దర్శకుడు రూబెన్స్, హీరోయిన్స్ చార్మి, ముస్కాన్

ఖమ్మం సాంస్కృతికం: పైసా వసూల్ చిత్రం ఆడియో ఆవిష్కరణకు ఖమ్మం విచ్చేసిన సినీ తారాగణం శుక్రవారం తిరిగి హైదరాబాద్ వెళ్లారు. గురువారం రాత్రి ఆడియో ఆవిష్కరణ అనంతరం హీరో బాలకృష్ణ, హీరోయిన్స్ శ్రియ, ఖైరా, చార్మి, ముస్కాన్, కమెడీయన్ ఆలీ, దర్శకుడు పూరీ జగన్నాధ్, నిర్మాతలు ఆనంద్ ప్రసాద్, అంబిక కృష్ణ, సినీ నటులు స్థానిక హోటల్‌లో బస చేశారు. శుక్రవారం వర్షం కాస్త తగ్గడంతో హెలికాప్టర్‌లో తిరిగి హైదరాబాద్ వెళ్లారు. అభిమానులు వీరిని చూసేందుకు హోటల్ వద్దకు తరలివచ్చారు. హీరో బాలకృష్ణ అభిమానుల వద్దకు వచ్చి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. నిర్మాత ఆనంద్ ప్రసాద్, ఆదిత్య థియేటర్ యజమాని కాంపాటి పిచ్చయ్య అందర్నీ సాదరంగా పంపించారు.



హెలికాప్టర్‌లో హైదరాబాద్ వెళ్తున్న బాలకృష్ణ, అభిమానులకు అభివాదం

జడివాన

ఖమ్మం కలెక్టరేట్: జడివానతో జనం అల్లాడి పోయారు... గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ముసురుతో కూడిన వర్షం పడింది. దీంతో జనం బయటకు రాలేకపోయారు. బంగాళఖాతంలో అల్పపీడన ద్రోణితో దాదాపు అన్ని మండలాల్లోనూ వర్షం పడింది. సత్తుపల్లిలో 1.5, వేంసూర్‌లో 1.2 సెంటీమీటర్ల ,వర్షపాతం అధికంగా నమోదైంది. జిల్లావ్యాప్తంగా సగటుగా 6.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, వీధులు చిత్త డయ్యాయి. జనం బయటకు రాలేక పోయారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాల్లో సత్తుపల్లిలో 3.4సెంటీమీటర్లు, చింతకానిలో 3.3, వైరాలో 3.2, తల్లాడలో 3.2, మధిరలో 2.9, వేంసూరులో 2.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ముసురుతో

జిల్లాలో 6.9 మిల్లీమీటర్ల వర్షం

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం లోపిస్తుంది. మురుగుకాల్వలపై నీరు సక్రమంగా ప్రవహించక పోవడంతో రోడ్లపైకి మురుగునీరు వచ్చి చేరుతోంది. అయితే పత్తికి వర్షం కాస్త ప్రాణం పోసినప్పటికీ ఇదే ముసురు మరో రెండు రోజులు కొనసాగితే ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటాయని రైతులు వాపోతున్నారు. వర్షాల కారణంగా వాగులు వంకలకు వరద నీరు వచ్చి చేరుతోంది. చెరువులు కుంటలకు కూడా నీళ్ల వచ్చి చేరుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత చర్యలను చేపట్టాల్సి ఉందని ప్రజలుకోరుతున్నారు. ఈ వర్షాలకు దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు అనారోగ్య పరిస్థితులు దాపురించి ఉన్న నేపథ్యంలో వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలంటూ జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.



ఖమ్మంలో వర్షం దృశ్యం



ఏన్కూరులో వర్షం కురుస్తున్న దృశ్యం



ఏన్కూరు సమీపంలో మొక్కజొన్న పంట జలమయమైన దృశ్యం



నగరంలో...

వైరా నీటిమట్టం 15అడుగులు



వైరా: మధ్యతరహాకు చెందిన వైరా రిజర్వాయర్ నీటిమట్టం 15అడుగులకు చేరుకుంది. శుక్రవారం రిజర్వాయర్ క్యాచ్‌మెంట్ ప్రాంతాలైన కొణిజర్ల, ఏన్కూరు తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దాంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. అలాగే వైరాలో కూడా భారీ వర్షాలు కురిశాయి. శుక్రవారం ఉదయం 14.6అడుగులుగా ఉన్న నీటి మట్టం సాయంత్రానికి 15అడుగులకు చేరుకుంది. ఇంకా స్వల్పంగా నీటి మట్టం పెరుగుతుంది.

సుమధుర దృశ్యం

● ఒక్క క్లిక్ వేవేల భావాల సమాహారం

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

కరిగిపోని కాలాన్ని పదికాలాల పాటు ఒడిసిపట్టి కళ్లముందు సాక్షాత్కరింప చేసేది ఫొటో... నిన్నటి జ్ఞాపకాలను రేపటికి సజీవంగా నిలుపుతుం ఫొటో... వేయి భావాల సమాహారం ఫొటో.. ఒకప్పుడు ఫోటో అంటే అదేదో గొప్పింటి వాళ్లకే అవకాశం దక్కింది... కానీ నేటి సమాజంలో సెల్‌ఫోన్‌తో కూడా అరుదైన చిత్రాలు తీస్తున్నారు. ఒకప్పుడు కెమెరాలు.. స్టిల్‌కెమెరాలతో వృత్తిగా ఎంచుకున్న వ్యక్తులకు మాత్రమే ఫొటోలు తీసే అవకాశం ఉండేది. కానీ నేడు ప్రతి పనికీ ఫొటో జతయ్యింది. ఒక్క మాటలో చెప్పాలంటే మరిచిపోలేని మధుర జ్ఞాపకాలను పదిలంగా నిలిపేది.. కాలంతో పాటు మనముందు కదిలిపోతున్న అపురూప దృశ్యాలను కళ్లముందు సాక్షాత్కరింప చేసేదే ఫొటోగ్రఫీ. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంత్రముగ్ధులను చేసే కొన్ని ఫొటోలు మీకోసం..

– ఖమ్మం కలెక్టరేట్,
కొత్తగూడెం నెట్‌వర్క్


చేపల పులుసు భలే రుచి
చిత్రం: మణికుమార్, ఆంధ్రజ్యోతి, చర్ల


చిట్టిచేతులు.. కూచిపూడి భంగిమలు..
చిత్రం: తారక్, ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం కల్చరల్


చిటపట చినుకులు.. ఐకమత్యానికి ఈ బాలికలు చిహ్నాలు:
ఫొటో: శ్రీపాద శ్రీధర్, ఆంధ్రజ్యోతి, భద్రాచలం




మకరంద ఆస్వాదనలో..
ఫొటో: మల్యాల శేఖర్
ఆంధ్రజ్యోతిఫొటోగ్రాఫర్
కొత్తగూడెం


ఆకలి రుచి ఎరుగదు:
ఫొటో: రైసాబ్, మణుగూరు


బతుకు నావకు ఈ తెప్పే ఆధారం:
ఫొటో: మేడా సూర్యప్రసాద్, ఆంధ్రజ్యోతి, వైరా


శ్రమైక జీవన సౌందర్యం:
ఫొటో: వీరమోహన్, ఆంధ్రజ్యోతి, ఇల్లెందుటౌన్



నారుకు చీర రక్ష:
ఫొటో: మారుడి చంద్రశేఖర్‌రెడ్డి
ఆంధ్రజ్యోతి, బూర్గంపాడు


ఆకాశం ఎందుకో ఎర్రబడ్డది
ఫొటో: కృష్ణమాచారి,
ఆంధ్రజ్యోతి ఏన్కూరు


హెచ్చరిక సూచికగా 'కొబ్బరిమట్ట' : ఫొటో: కనకు వెంకటేశ్వర్లు, ఆంధ్రజ్యోతి, సారపాక


ఊరంతా చేపల వేటలో ... ఫొటో: శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి, కరకగూడెం

● అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఫోటోగ్రాఫర్ 'షరీఫ్'



భద్రాచలం: భద్రాచలానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ ఎస్కే. షరీఫ్ జాతీయస్థాయిలో మరోసారి తనప్రతిభను చాటారు. జాతీయ స్థాయిలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కాంపిటీషన్‌లో కలర్ సెక్షన్ విభాగంలో బెస్ట్‌ఇమేజ్ అవార్డుకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా విజయవాడలోని అమరావతి కల్చరల్ సెంటర్లో ఆ సంస్థ చైర్మన్ రోపి శర్మ శుక్రవారం షరీఫ్‌కు అవార్డు అందజేశారు. కలర్‌ఫుల్ స్మైల్ అనే చిత్రానికి ఆయన ఈ అవార్డును సాధించారు. అదే విధంగా ఫొటో జర్నలిజం విభాగంలో నోఛాన్స్ అనే చిత్రానికి సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ లభించింది. అలాగే ఆయన తీసిన ఎనిమిది చిత్రాలకు ప్రశంసాపత్రాలు లభించాయి.

● చావా సంపత్‌కు జాతీయ అవార్డు


జాతీయ అవార్డును అందుకుంటున్న చావాసంపత్‌కుమార్

ఖమ్మం కలెక్టరేట్ : ఫొటోగ్రఫీలో ఖమ్మానికి చెందిన చావాసంపత్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డుతో పాటు ఎఫ్ఐసీఎస్ ఫెలోషిప్‌ను అందుకున్నారు. 'ఆదివాసీల నాగరికత, పండుగలు' అనే అంశంపై దేశవ్యాప్తంగా ఈ అవార్డుకు ముగ్గురు ఎంపికవగా.. రాష్ట్రం నుంచి సంపత్ ఒక్కరే ఎంపికవడం విశేషం. అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారంతో పాటు గతంలో ప్రకటించిన ఐఐపీసీ ప్రకటించిన రెండు జాతీయ అవార్డులు అందుకోనున్నారు. సంపత్‌కు మార్‌కు గతేడాది కూడా ఫొటోగ్రఫీలో జాతీ య, అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు.

● ఖమ్మం ఫొటో జర్నలిస్టుకు ఉత్తమ పురస్కారం



ఖమ్మం సాంస్కృతికం : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ ఫొటో జర్నలిస్టుల సంఘం నిర్వహించిన పోటీలో ప్రముఖ ఫొటో జర్నలిస్టు గోటు నాగేశ్వరరావు ఉత్తమ ఫొటో జర్నలిస్టు పురస్కారానికి ఎంపికయ్యారు. పల్లె అందాలు విభాగంలో తీసిన ఫొటోకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఈ నెల 14న హైదరాబాద్‌లో ప్రారంభమైన ఫొటో ప్రదర్శన శనివారం ముగియనుంది. శనివారం జరిగే బహుమతుల ప్రదానోత్సవంలో నాగేశ్వరరావు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. దీంతోపాటు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఆయన ఉత్తమ ఫొటో జర్నలిస్టుగా ఎంపికయ్యారు. ఇలా రెండు పురస్కారాలకు ఎంపికైన నాగేశ్వరరావుకు పలువురు అభినందనలు తెలిపారు.

స్వచ్ఛ నెలవులు



స్వచ్ఛతలో మేటిగా నిలిచిన పాఠశాలలకు సెప్టెంబరు ఒకటిన దేశరాజధాని ఢిల్లీలో రూ.50వేల ప్రోత్సాహక బహుమతి, ప్రశంసాపత్రాన్ని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తారు. మన రాష్ట్రంలో 14పాఠశాలలు జాతీయ పురస్కారానికి ఎంపిక కాగా వాటిలో ఖమ్మంజిల్లా పరిధిలో పాఠశాలలు ఉండటం విశేషం. నేలకొండపల్లి మండలంలోని సింగారెడ్డిపాలెం బాలికల పాఠశాల, నేలకొండపల్లి సాంఘిక సంక్షేమ గురుకులం, తల్లాడ మండలంలోని మల్లవరం ప్రాథమిక పాఠశాల, కారేపల్లి పాఠశాలు స్వచ్ఛతలో జాతీయ స్థాయిలో మెరిశాయి. 2015-2016లో జాతీయస్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాల పోర్టల్‌ను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రారంభించింది. ఆపోర్టల్‌లో చాలా పాఠశాలల బాధ్యులు తమ స్వచ్ఛత కార్యక్రమాల గురించి అప్‌లోడ్ చేశారు.

- స్వచ్ఛభారత్‌లో మేటిగా నిలిచిన సర్కారు పాఠశాలలు
- సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి, మల్లవరం, కారేపల్లి ప్రభుత్వ బడులకు జాతీయ పురస్కారాలు
- సెప్టెంబరు ఒకటిన ఢిల్లీలో నగదు బహుమతి ప్రదానం
- జిల్లానుంచి జాతీయ స్థాయికి నాలుగు పాఠశాలలు

'వర'మిచ్చిన సమష్టికృషి


మల్లవరం ప్రాథమిక పాఠశాల

తల్లాడ: మండలంలోని మల్లవరం ప్రాథమిక పాఠశాల జాతీయస్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికై ప్రత్యేకతను చాటుకుంది. మల్లవరం దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ సభ్యులు విస్తృతస్థాయిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈప్రభావం మల్లవరం ప్రాథమిక పాఠశాలపై పడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటగిరి రాధ, తోటి ఉపాధ్యాయుల నిరంతర కృషి, పాఠశాల దత్తత స్వీకర్త దుగ్గిదేవర శ్రీరఘునందన్ సహాయం, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ సభ్యులు, గ్రామస్థుల సహకారంతో పాఠశాలకు అరుదైన పురస్కారం లభించింది. పాఠశాలలో బాలబాలికలకు వేర్వేరుగా మూత్రశాలలు నిర్మించారు. ఇంకుడుగుంత, కంపోస్టు డంపింగ్ మినీయార్డు, చేతులు కడుక్కొనేందుకు వాటర్‌ట్యాప్‌లు ఏర్పాటుచేశారు. ప్రతీ తరగతి గదికి చెత్తకుండీల ఏర్పాటు, పాఠశాల ప్రాంగణంలో మొక్కల పెంచారు.

సమష్టి కృషి ఫలితమే పురస్కారం
కోటగిరి రాధ, ప్రధానోపాధ్యాయురాలు



మల్లవరం ప్రాథమిక పాఠశాల జాతీయస్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక కావడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. పాఠశాల జాతీయస్థాయి పురస్కారానికి ఎంపిక కావడంలో ఉపాధ్యాయులు, దత్తత స్వీకర్త శ్రీరఘునందన్ సహాయం, సర్పంచ్, గ్రామస్థుల ప్రోత్సాహం మరువలేనిది.

మండలానికే గర్వకారణం
ఎన్.దామోదర్‌ప్రసాద్, ఎంఈవో



జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి మల్లవరం పాఠశాల ఎంపిక కావడం తల్లాడ మండలానికి ఎంతో గర్వకారణం. పాఠశాల ఎంపిక కోసం కృషిచేసిన ప్రధానోపాధ్యాయురాలు కోటగిరి రాధ, దత్తత స్వీకర్త శ్రీరఘునందన్ సహాయం, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్, గ్రామస్థులకు కృతజ్ఞతలు.

గండగలపాడు యూపీఎస్‌కు..

వైరా: మండలంలోని సోమవరం(వైరా) మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గండగలపాడు ప్రాథమికోన్నత పాఠశాల జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైంది. పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థులు చేతుల శుభ్రత, విద్యార్థుల శుభ్రత, పచ్చదనం, ఇంకుడుగుంతల నిర్మాణం వంటి కార్యక్రమాల నిర్వహణలో ఈ పాఠశాల ముందంజలో ఉంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.వీరకుమారి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ నాగేంద్రమ్మ, ఉపాధ్యాయుల కృషి, గ్రామస్థులు, పలువురు దాతల సహకారం, ప్రోత్సాహం కూడా ఈ సక్రమ నిర్వహణకు తోడైంది. జాతీయ స్వచ్ఛ పురస్కారానికి పాఠశాల ఎంపిక కావడం పట్ల ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు వీరకుమారి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్‌పర్సన్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

కారేపల్లి మోడల్ స్కూల్‌కు జాతీయ పురస్కారం

కారేపల్లి: జాతీయ స్వచ్ఛ విద్యాలయం పురస్కారానికి తెలంగాణ మోడల్ స్కూల్ ఎంపికైంది. పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రం, తాగునీరు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవడానికి ఉన్న సౌకర్యాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం జాతీయ పురస్కారానికి ఎంపికచేసింది. పరిశుభ్రతలో మిన్నగా ఉండటంతో పాటు విద్యార్థులకు మంచి అలవాట్లను నేర్పించినందుకు పురస్కారం లభించింది.


మోడల్ పాఠశాల భవనం

చాలా సంతోషంగావుంది
ఎండీ అక్తర్, ప్రిన్సిపాల్



తమ పాఠశాల జాతీయస్వచ్ఛ విద్యాలయంగా ఎంపికైనందుకు చాల సంతోషంగా వుంది.తమతోపాటు పాఠశాల సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తుపాఠశాలను ఈ స్థాయికి తీసుక వచ్చాం. మునుముందు మరిన్ని జాతీయస్థాయి అవార్డులు తీసుకుంటాం.

స్వచ్ఛతలో సింగమే..

నేలకొండపల్లి: జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయం పురస్కారానికి నేలకొండపల్లి సింగారెడ్డిపాలెం బాలికల పాఠశాల ఎంపికైంది. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని కాకుండా ఉపాధ్యాయు లు, విద్యార్థినులు స్వచ్ఛత కార్యాచరణ రూపొందించారు. స్కూల్లో ఒక టీంను ఏర్పాటుచేసుకొని నిరంతరపర్యవేక్షణలో మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత పాటించారు. దీంతో స్వచ్ఛవిద్యాలయ పురస్కారానికి ఈ పాఠశాల ఎంపికైంది. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, సబ్బు తో చేతుల శుభ్రత, విద్యార్థుల్లో మార్పు, ప్రవర్తనలో మార్పును కలిగించడంతోక్రమశిక్షణ, సమయపాలన నేర్పుతూ స్వచ్ఛ విద్యాలయం పురస్కారాన్ని అందుకొనేందుకు సన్నద్ధమైంది.


నేలకొండపల్లిలోని సింగారెడ్డిపాలెం బాలికల పాఠశాల

పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది
విశ్వరాణి, పాఠశాల ప్రిన్సిపాల్

జాతీయస్థాయిలో మా పాఠశాలకు గుర్తింపురావడం చాలా సంతోషాన్ని కలిగించింది. ఉపాధ్యాయులు, విద్యార్థినుల సమష్టి కృషితో ఈ అవార్డును అందిపుచ్చుకున్నాం. ప్రభుత్వం ఇచ్చే అవార్డుతోపాటు రూ.50వేల నగదును పాఠశాల కోసం వినియోగిస్తాం.

భర్త వేధిస్తున్నాడని మహిళ ఫిర్యాదు

క్రైం: భర్త తనను వేధిస్తున్నాడని ఓ మహిళ టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో ఉండే బాణోత్ కవిత తన భర్త సిద్ధార్థ తనను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. తన భర్తకు ముందే వివాహం అయినా అది దాచి పెట్టి తనను 2012లో వివాహం చేసుకున్నాడని, 2013 నుంచి అదనపు కట్నం కోసం తనను వేధిస్తున్నాడని పేర్కొంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సినిమాలు

● ఆదిత్య	అన్నాబెల్లి
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ
● నర్తకి	లై
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	గౌతమ్‌నందా
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

చౌటపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

దత్తత గ్రామాలపై మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేయాలి: ఎంపీ పొంగులేటి ● నాలుగు కమిటీల నియామకం

టౌన్: కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు తాను దత్తత తీసుకొన్న కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. చౌటపల్లి అభివృద్ధిపై శుక్రవారం సాయంత్రం ఖమ్మంలోని తన నూతన క్యాంపు కార్యాలయంలో ఎంపీ సమీక్ష నిర్వహించారు. జూన్24న చౌటపల్లిని దత్తత తీసుకొన్నప్పుడు తొలిసారి నిర్వహించిన గ్రామసభలో వచ్చిన వినతులపై తీసుకొన్న చర్యలపై ఎంపీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. చౌటపల్లి గ్రామసర్పంచ్ కందాల రవికుమార్‌అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. తన నిధులు రూ.3లక్షలతో పైపులైన్‌లు ఏర్పాటు చేశామన్నారు. పంటపొలాలకువెళ్లే అంతర్గతరహదారులకు తన తల్లిదండ్రుల పేరున ఉన్న పీఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టామన్నారు. అనంతరం ఎంపీ కొన్నివిభాగాలను కలిపి ఒక కమిటీగా ఏర్పాటు చేశారు. మొత్తంనాలుగు కమిటీలను ఏర్పాటచేస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయం, పట్టుపరిశ్రమ, ఉద్యానశాఖ, పశుసంవర్ధకశాఖ కలిపి ఒక కమిటీగా, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఐబీ విభాగాలు రెండో కమిటీగా, విద్యా,వైద్యం విభాగాలను మూడో కమిటీగా, మరో కొన్ని విభాగాలనుకలిపి నాలుగో కమిటీగా ఎంపీ ప్రకటించారు. ఆయా కమిటీలు ప్రతిమూడునెలలకు ఒకసారి తనతో సమీక్షా సమావేశం నిర్వహించాలని ఎంపీ కోరారు. తదుపరి సమావేశం వచ్చేనెల 18న న్విహిస్తామని జిల్లాఅధికారులు హాజరు కావాలన్నారు. చౌటపల్లిలో తనకు అందిన విజ్ఞప్తులు ఆయా శాఖ అధికారులు పంపామని అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. కాగా తమ గ్రామానికిబస్సు సౌకర్యం కలిగించినందుకు సర్పంచ్ ఎంపీకి కృతజ్ఞతలుతెలిపారు. ఈ సమావేశంలో దత్తత గ్రామ ఇన్‌చార్జ్ జిల్లాపంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి, డీఎంహెచ్‌వో కొండల్‌రావు, డీఆర్‌డీఏ పీడీ మురళీధరరావు, డీఈవో విజయలక్ష్మీబాయి, ఆర్‌డబ్ల్యుఎస్, పశుసంవర్ధకశాఖ, ఉద్యానశాఖ , ఆర్టీసీ, ట్రాన్స్‌కో, పీఆర్, అధికారులు, కూసుమంచి తహసీల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సామాన్యులకు అందుబాటులో 'ఆర్థో' వైద్యం

● సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



సండ్రను సన్మానిస్తున్న దృశ్యం

మయూరి సెంటర్: జిల్లాలో ఏర్పాటుచేసిన శ్రీసాయిరాం ఆర్థో హాస్పిటల్ సామాన్యులకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శ్రీసాయిరాం ఆర్థో ఆసుపత్రి ప్రారంభించి ఏడాది పూర్తైన సందర్భంగా శుక్రవారం ఆసుపత్రిలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఆర్థో హాస్పిటల్ ప్రారంభించి అనేక క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహించి సమర్థవంతమైన డాక్టర్‌గా పేరు తెచ్చుకొన్న రాజకుమారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ వీరభద్రం, శ్రీసాయి, డాక్టర్ అమర్‌నాథ్, టీడీపీ నాయకులు గొడ్డేటి మాధవరావు, కేతినేనిహరీష్, దుద్దుకూరి సుమంత్, డాక్టర్ కూరపాటి ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

'క్రీడల్లో ప్రతిభ చూపితే బంగారు భవిత'

స్పోర్ట్స్: క్రీడలలో ప్రతిభ చూపిన వారి భవిష్యత్ బంగారం అవుతుందని జిల్లాపరిసత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారుల అభినందన కార్యక్రమం శుక్రవారం నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు, రాష్ట్రజాతీయస్థాయి క్రీడల్లో ప్రతిభచూపి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపచేయాలన్నారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి పూర్ణ, ఆనంద్‌లను స్ఫూర్తిగాతీసుకొని విజయం సాధించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందన్నారు. స్పోర్ట్స్‌కోటాలో ఇప్పఇకే చాలామంది ఉద్యోగాలు సాధించారని, ప్రస్తుతం నగరంలోని ఎంతో మంది ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 12, 13 తేదీలలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 4వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంప్ సాధించిన ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల క్రీడాకారులకు ఆమె అభినందించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో పరందామిరెడ్డి, అథ్లెటిక్ కోచ్ గౌస్, వాలీబాల్‌కోచ్ అక్బర్‌అలీ,అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పీఈటీలు షఫి, సీనియర్ క్రీడాకారులు సుధాకర్, మోహన్ పాల్గొన్నారు.



క్రీడాకారులతో జడ్పీ చైర్‌పర్సన్ కవిత

ఆలయాల్లో కుంకుమపూజలు





గుట్టపై పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, గుంటుమల్లన్న ఆలయంలో కుంకుమపూజలు

సాంస్కృతికం: శ్రావణమాసం చివరి శుక్రవారం కావడతో నగరంలోని ఆలయాల్లో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక కుంకుమపూజలు జరిపారు. శ్రీ స్తంభాద్రి లక్ష్మీ నర్సింహస్వామి గుట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, రామకృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు పూజల్ని నిర్వహించారు. ఆలయ ఈవో జగన్మోహన్‌రావు పర్యవేక్షించారు. ఎన్నెస్పీ రోడ్డులోని శ్రీ మాతా కనక దుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్ని జరిపారు. ఆలయ ధర్మకర్తలు ఏపూరి దేవమణి, నాగయ్య పర్యవేక్షించారు. ట్రంక్‌రోడ్డులోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకంగా పూజల్ని జరిపారు. మహిళలచే కుంకుమ పూజల్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ, కృష్ణ శర్మ పూజల్ని జరిపారు. ఆలయ చైర్మన్ ఆకుల సతీష్, ధర్మకర్తలు ఆత్మకూరి రామారావు, సదాశివరావు, సభ్యులు పర్యవేక్షించారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజల్ని జరిపారు. ఆలయ చైర్మన్ మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, కార్యదర్శి దేవత్ అనిల్‌కుమార్, సభ్యులు పర్యవేక్షించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

టౌన్: ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎంపీ తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బాధితులకు అందజేశారు. ఖమ్మం, ఖమ్మంరూరల్, జూలూరుపాడు, చింతకాని, తిరుమలాయపాలెం, వైరా, బోనకల్ మండలాలకు చెందిన 11మంది వివిధ అనారోగ్య కారణాలతో ఎంపీని ఆశ్రయించారు ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో సీఎం సహాయనిధి మంజూరుకు సిఫార్సు చేశారు. దీంతో నిధులు మంజూరుకాగా శుక్రవారం ఎంపీ బాధితులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్, కొప్పరావూరి వెంకటకృష్ణ, పోట్ల శ్రీనివాసరావు, చెవుల వెంకయ్య, జైపాల్ పాల్గొన్నారు.

నేడు గణేష్ మండప నిర్వాహకుల సమావేశం

సాంస్కృతికం: గణేష్ మండపాల నిర్వాహకులతో శనివారం సమావేశం నిర్వహిస్తున్నట్లు శ్రీస్తంబాద్రి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు వినోద్‌లాహోటి తెలిపారు. నగరంలోని వర్తకసంఘం భవన్‌లో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ సమావేశానికి గణేష్ మండపాలనిర్వాహకులు హాజరుకావాలని కోరారు.

మాయాజాలం...!

కార్పొరేషన్‌లో చెత్త తరలించేందుకు 32 ట్రాక్టర్లు.. ● ఎక్కడ చూసినా చెత్తే.. ● డంపింగ్‌యార్డుకు తరలింపులోనూ అవినీతి

కార్పొరేషన్: కార్పొరేషన్‌లో చెత్త తరలింపులో మాయాజాలం జరుగుతున్నట్లు తెలుస్తోంది. చెత్త తరలించేందుకు కార్పొరేషన్‌కు మొత్తం 12 సొంత ట్రాక్టర్లు ఉన్నాయి. మరో 20 ట్రాక్టర్లు అద్దె ప్రాతిపదికన తీసుకున్నారు. మొత్తం 32 ట్రాక్టర్లు ఉన్నాయి. అయినప్పటికీ నగరంలో చెత్త తరలింపు ప్రక్రియపై విమర్శలు వస్తున్నాయి. రెండు డివిజన్లకు ఒక ట్రాక్టర్‌ను కేటాయించారు. నగరంలో 50 డివిజన్లు ఉన్నాయి. ఆయా డివిజన్లలో చెత్త తరలించేందుకు 25 ట్రాక్టర్లను కేటాయించారు. ఇంకా ఏడు ట్రాక్టర్లు ఉంటాయి. కమాన్‌బజార్, గాంధీచౌక్ వంటి కమర్షియల్ ప్రాంతాల్లో కొన్ని ట్రాక్టర్లను కేటాయించినా ఇకా మూడు ట్రాక్టర్లు అదనంగా ఉంటాయి. అయినప్పటికీ చెత్త తరలింపుపై ప్రతి డివిజన్‌లో విమర్శలు వస్తున్నాయి. తమ డివిజన్లలో చెత్త తరలింపు సజావుగా సాగడం లేదని పలువురు కార్పొరేటర్లు విమర్శిస్తున్నారు. రోజు విడిచి రోజు డివిజన్‌లో చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాలి. అయితే ట్రాక్టర్లు రాకపోవడంతో కొన్ని డివిజన్లలో చెత్త పేరుకుపోతోంది.

పాత ట్రాక్టర్లతో తరచూ మరమ్మతులు

కార్పొరేషన్‌లో ఉన్న 12 ట్రాక్టర్లు పాతవి. అవి తరచూ మోరాయిస్తుంటాయి. ఎప్పుడు మరమ్మతులకు గురవుతుంటాయి. ఇక అద్దె ప్రాతిపదికన తీసుకునే ట్రాక్టర్లు విషయంలో మాయాజాలం జరుగుతోంది. అద్దె ప్రాతిపదికన కూడా పాత ట్రాక్టర్లనే కార్పొరేషన్‌కు అంటగడుతున్నారు. దీంతో అద్దె ప్రాతిపదికన తీసుకున్న ట్రాక్టర్లు కూడా తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. అందుకే కార్పొరేషన్‌లో చెత్త తరలించేందుకు 32 ట్రాక్టర్లు ఉన్నప్పటికీ పాత వాహనాలు కావడంతో చెత్త తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. కార్పొరేషన్ అధికారులు కూడా చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. కొన్ని డివిజన్లలో ఇంటింటికి తిరిగి రిక్షాల ద్వారా చెత్త సేకరిస్తుంటారు. ఈ చెత్తను ఒక చోట వేస్తే ట్రాక్టర్లు తీసుకెళ్తాయి. అలాగే కొన్నిచోట్ల చెత్త బిన్‌లను ఉంచారు. ట్రాక్టర్లు డివిజన్లకు ఆలస్యంగా రావడంతో చెత్త అలాగే పేరుకు పోతుంది.



కార్పొరేషన్‌లో చెత్త తరలించే ట్రాక్టర్

తరలింపులోనూ...

డివిజన్ల నుంచి డంపింగ్ యార్డుకు చెత్త తరలింపులోను అవినీతి జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి మూడుసార్లు డంపింగ్ యార్డు వద్దకు చెత్తను తీసుకెళ్లాలి. అయితే ఒక్క ట్రిప్పు మాత్రమే ట్రాక్టర్లను డంపింగ్ యార్డుకు తీసుకెళ్తున్నారనే ఆరోపణలున్నాయి. రికార్డుల్లో లెక్కలు సరిగానే ఉంటాయి. డీజిల్ బిల్లులు తీసుకుంటుంటారు. వాస్తవంగా చూస్తే మాత్రం పరిస్థితి వేరే విధంగా ఉంటుంది.

అటకెక్కిన జీపీఎస్ విధానం :

చెత్త తరలించే ట్రాక్టర్లపై గతంలో ఆరోపణలు రావడంతో జీపీఎస్ విధానం గతంలో అమలుచేశారు. ఈ విధానం ద్వారా చెత్త తరలించే ట్రాక్టర్లు ఎక్కడ ఉన్నాయి, ఎన్నిసార్లు డంపింగ్ యార్డుకు వెళ్లాయనే విషయాలు ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో నుంచి అధికారులు తెలుసుకోవచ్చు. అయితే అన్ని ట్రాక్టర్లను జీపీఎస్‌కు అనుసంధానం చేయలేదు. దీంతో ఈ ప్రక్రియ అటకెక్కింది. ఇష్టారీతిగా ట్రాక్టర్లను నడుపుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

'భద్రాచలం ఐటీడీఏకు ఐఏఎస్ అధికారిని పీవోగా నియమించాలి'

అర్బన్: భద్రాచలం ఐటీడీఏకు ఐఏఎస్ అధికారిని పీవోగా నియమించాలని సీపీఐ ఎంఎల్ (ఎన్డీ) రాష్ట్ర నేత కెచ్చెల రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాల్సి ఉండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ విషయంపై నిర్లక్ష్యం చేస్తోందని పేర్కొన్నారు. గతంలో పీవోగా ఉన్న రాజీవ్‌గాంధీ హనుమంతును జిల్లా కలెక్టర్‌గా నియమించారని, తిరిగి పీవోను నియమించకపోవడంతో ఐటీడీఏ వ్యవస్థ నీరుగారిపోతోందని పేర్కొన్నారు.

'సర్పంచ్‌ను అవమానించిన వారిపై చర్య తీసుకోవాలి'

అర్బన్: స్వాతంత్ర దినోత్సవం రోజున తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం సర్పంచ్‌ను జెండా ఎగరవేయనీయకుండా అడ్డుకున్న గ్రామ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళితురాలైన సర్పంచ్‌తో గ్రామకార్యదర్శి తరచూ గొడవ పడుతుండటమే కాక జెండాను ఎగురవేసే అవకాశాన్ని సైతం అడ్డుకున్నారని పేర్కొన్నారు.

కన్నులపండుగగా శాంతికల్యాణం



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

సాంస్కృతికం: నగరంలోని కాల్వొడ్డులోగల శ్రీసత్యనారాయణ సహిత వీరాంజనేయస్వామి ఆలయంలో స్వామివారి శాంతికల్యాణాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వార్షిక పవిత్రోత్సవాల సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూర్ణాహుతి జరిపి అనంతరం రమా సత్యనారాయణ స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ఆలయంలో పూజలు జరిపించి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు ఎన్‌బీ. కృష్ణమాచార్యులు బృందం నిర్వహించారు. ఆలయ చైర్మన్ బచ్చు మురళీకృష్ణ, మేనేజర్ శ్రీ రామచంద్రమూర్తి, సిబ్బంది బేబి సరోజిని, ఆనంద్, సభ్యులు పర్యవేక్షించారు.

ఎన్డీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి

మయూరి సెంటర్: నగరంలో వైఎస్సార్‌నగర్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్పొరేషన్ కమిషనర్‌కు శ్రీనివాస్‌కు న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్డీ డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ మాట్లాడారు. నగరంలో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తక్షణమే దోమలమందు, బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కే. శ్రీనివాస్, ఆడెపు రామారావు, పి. మోహన్‌రావు, విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'అరాచక పాలనను అంతమొందించిన మహోన్నతుడు'

మయూరి సెంటర్: 367 సంవత్సరాల క్రితమే అరాచక పాలనను అంతమొందించి గోల్కొండ కోటను పరిపాలించిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్ ప్రతాప్ అన్నారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకులు ఆయన చరిత్ర మరిచారని, హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ మీద పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గెంటేల విద్యాసాగర్, నరేష్, నాగరాజు, రవి పాల్గొన్నారు.



పూలమాలలు వేస్తున్న దృశ్యం

వెలుగుమట్ల పాఠశాలకు బెంచీల అందజేత



బెంచీలను ప్రారంభిస్తున్నఎమ్మెల్యే పువ్వాడ అజయ్, మేయర్ పాపాలాల్

బైపాస్‌రోడ్డు: కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ వెలుగుమట్లలోని ప్రభుత్వ పాఠశాలకు ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పాపాలాల్ శుక్రవారం బెంచీలను పంపిణీ చేశారు. బెంచీలను అందజేసిన దాతలు వేణుగోపాలరావు, వాసిరెడ్డి రామ్మోహన్‌రావు, యూసీరాణిలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వలరాజు, కమర్తపు మురళీ, అన్వర్‌పాషా, మద్దినేని రమణ, దస్తగిరి, జానీమియా, ఎస్‌కే. షరీఫ్, రామారావు, ప్రసాద్, మీరా, ఎస్ఎంసీ చైర్మన్, ఎస్‌కే. సైనాబీ, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
12 శనివారం
ఖమ్మం టౌన్
19 ఆగస్టు 2017

దోమల నివారణకు ఆయిల్‌బాల్స్

కమాన్‌బజార్: వర్షాలకు ఇళ్ల మధ్యలో కుంటలు, చెరువులను తలపించేలా వరదనీరు నిలుస్తోంది. ఆ నీటిలో దోమలు పెరిగి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలోని మూడో డివిజన్ బల్లేపల్లిలోని నీటి కుంటల్లో శుక్రవారం టీఆర్‌ఎస్ నాయకుడు కొనకంచి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్లలోని అన్ని మురుగు కుంటల్లో ఆయిల్‌బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో జవాన్లు రంగారెడ్డి, ఆనంద్, మలేరియా అధికారులు పాల్గొన్నారు.

గతుకుల రోడ్లు.. తప్పని పాట్లు


మద్దులపల్లి వద్ద...


కోదాడ క్రాస్ రోడ్డు వద్ద..


రోడ్డుపై వాహనాల ఇబ్బంది


క్రాస్‌రోడ్డు వద్ద నిలిచిన నీళ్లు


చెరువు కాదు రోడ్డే


రోడ్డుపై వరదనీరు..

కలెక్టరేట్: జాతీయ, రాష్ట్రీయ, ఆర్‌అండ్‌బీ, మునిసిపల్ రోడ్లు... ఏ రోడ్డైతేనేమీ ఏడాది తిరక్కుండానే జనానికి చుక్కలు చూపిస్తున్నాయి.. కోట్లాది రూపాయలతో రోడ్లు వేస్తున్నాం... నాణ్యతలో రాజీ పడేది లేదంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నా ఇదిగో ఒక్క వర్షానికే మన అధికారుల పనితీరు.. డొల్లతనం బహిర్గతం అవుతోంది. ఖమ్మం నుంచి కూసుమంచి వరకు శుక్రవారం ఆర్‌అండ్‌బీ, రాష్ట్రీయ రహదారుల దుస్థితిని 'ఆంధ్రజ్యోతి' పరిశీలించగా వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులు కనిపించాయి. రోడ్లపై చెరువులను తలపించేలా నీళ్లు నిలిచాయి. వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద మోకాళ్లలోతు నీళ్లు నిలిచి వాహనాలకు ఇబ్బంది తలెత్తింది. కోదాడ క్రాస్ రోడ్డు వద్ద ఏకంగా రోడ్డుకు అడ్డంగా పెద్ద గుంతలు పడ్డాయి దీంతో ఇక్కడ వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పొన్నెకల్ స్టేజీ వద్ద కూడా పెద్ద ఎత్తున నీరు నిలిచింది. ఇక నగరంలోని ఎఫ్‌సీఐ గోదాము రోడ్డుపై లారీ ఆఫీసు సమీపంలో పెద్దపెద్ద గుంతలు పడి వాహనదారులు, ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఈ రోడ్డును గతేడాది క్రితమే వేసినప్పటికీ ఇప్పటికే ధ్వంసం అయింది. ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోనూ వైరా రోడ్డుపై గుంతలు పడ్డాయి. నాలుగు కాలాల పాటు మన్నాల్సిన రోడ్లు.. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇలా ఏడాదికే ధ్వంసం అవుతుండడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ జిల్లాలోనే రోడ్ల పరిస్థితి ఇలా ఉండడం పట్ల ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

చికిత్సపొందుతూ మృతి

● కుటుంబ సభ్యుల ఆందోళన

రఘునాథపాలెం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. వైద్యులు నిర్లక్ష్యంగా అతను మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని గడ్డికుంటతండా వద్ద జరిగిన ప్రమాద వివరాలిలాఉన్నాయి. గడ్డికుంట తండాకు చెందిన మాళోతు బుచ్చిరాములు(55) తన కొడుకుతో ద్విచక్రవాహనంపై ఖమ్మంనుంచి ఇంటికి తిరిగివెళుతున్నాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో బుచ్చిరాములు రోడ్‌పై పడ్డాడు. తీవ్రంగాగాయపడిన అతనిని ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా మృతి చెందాడు. అయితే డాక్టర్లుకాకుండా కాంపౌండర్లతో వైద్యం చేయించారని, మెరుగైన వైద్యం అందించకపోవడంతోనే బుచ్చిరాములు మృతి చెందాడని బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. టుటౌన్ పోలీసులు ఆసుపత్రి వద్దకు వచ్చి ఆందోళనను విరమింపచేశారు. ఈ ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని రఘునాథపాలెం ఎస్‌ఐ గోపి తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

● సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే అజయ్‌కుమార్

రఘునాథపాలెం: మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ పథకాలను కిందిస్థాయికి చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పనులపై సమీక్షించారు. రోడ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంచీలు, పుస్తకాలు అందించనున్నామని, ఏయే పాఠశాలల్లో ఎన్ని అవసరమో వివరాలు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, సీఈవో నగేష్, ఎంపీపీ శాంత, జడ్పీటీసీ సభ్యుడు వీరూనాయక్, ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ తిరుమలాచారి పాల్గొన్నారు.

'మరుగుదొడ్డి ఉంటేనే ప్రభుత్వ పథకాలు'

రఘునాథపాలెం: మరుగుదొడ్డి నిర్మాణంపై అధికార యంత్రాంగం కఠినమైన నిర్ణయాలు చేపడుతోంది. మరుగుదొడ్డి నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రభుత్వం రూ.12వేలు చెల్లిస్తోంది. అయినా స్పందించకపోవడంతో ముందస్తుగానే ఐకేపీ ద్వారా రూ. 12వేలను లోన్‌రూపంలో అందిస్తోంది. ఇది కొంతమేర ఫలించింది. కానీ పూర్తిస్థాయిలో ఫలితం రావాలంటే కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశాలమేరకు మండలస్థాయి అధికారులు చర్యలు చేపడుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, లేకపోతే ప్రభుత్వం ద్వారా అందే ఏ పథకం అయినా నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు. ఎంపీడీవో ఏలూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణంలో విధానం తీసుకొచ్చారు. తక్కువ ఖర్చుతో నాలుగు గంటల్లో నిర్మాణాలు పూర్తిచేసి ఔరా అన్పించారు. ఇప్పటికే 200 మరుగుదొడ్లకు మెటీరియల్ వచ్చింది. వేగవంతంగా నిర్మాణం చేపట్టేందుకు రంగం సిద్ధం చేశామని ఎంపీడీవో తెలిపారు. అక్టోబర్ 2 నాటికి పూర్తిస్థాయిలో పథకాలు అందవన్నారు. అక్టోబర్ 2 దాటితే మరుగుదొడ్డి నిర్మాణం సొంత ఖర్చులతో నిర్మించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజలు గమనించి గడువు తేదీలోపు 100 శాతం మరుగుదొడ్లు ఉన్న మండలంగా ప్రకటించుకోవాలని ఎంపీడీవో సూచించారు.

మొక్కల్లో పోషక లోపాలపై

రైతులకు అవగాహన

వైరా: మొక్కల్లో కన్పించే పోషక లోపాల లక్షణాలపై వ్యవసాయ శిక్షణ విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని దాచాపురంలో శుక్రవారం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శిక్షణ విద్యార్థినులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	50
వంకాయ	34
బెండకాయ	26
పచ్చిమిర్చి	40
కాకరకాయ	30
బీరకాయ	30
సొరకాయ	15
దొండకాయ	30
పొట్లకాయ	30
దోసకాయ	34
చిక్కుడు	54
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	24
ములక్కాయ(1)	5
ఆలుగడ్డ	16
చామగడ్డ	34
క్యారెట్	54
బీట్‌రూట్	34
ముల్లంగి	40
కంద	60
బీన్స్	64
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	35

- ఖమ్మం స్పోర్ట్స్

గుడుంబా రహిత మండలంగా

రఘునాథపాలెం

● ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

రఘునాథపాలెం: గుడుంబా రహిత మండలంగా రఘునాథపాలెం ఏర్పడిందని, ఇదే ఆదర్శాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గుడుంబా బాధిత కుటుంబాలకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పునరవాసం కింద వివిధరకాల యూనిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అజయ్‌కుమార్ మాట్లాడారు. గుడుంబా బారిన పడి ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ సమస్యకు పరిష్కారం చూపి వారు సమాజంలో తలెత్తుకునే విధంగా పునరావాసం ఏర్పాటు చేస్తోందన్నారు. మండలంలో 22మంది ఎస్సీ, 1 ఎస్టీ లబ్ధిదారులకు రూ.2లక్షల చొప్పున యూనిట్లను పంపిణీచేశారు. వాటిని సద్వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, సీఈవో నగేష్, ఎక్సైజ్ ఖమ్మం 1టౌన్ సీఐ రాజు, ఎంపీపీ శాంత, జడ్పీటీసీ సభ్యుడు వీరునాయక్, ఆత్మచైర్మన్ మెంటెం రామారావు, ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ తిరుమలాచారి, రామ్మూర్తి, ఎక్సైజ్ ఎస్‌ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

నగరంలో ఎడతెరిపి లేని వాన


బస్టాండ్ సెంటర్‌లో వర్షం కురుస్తున్న దృశ్యం

టౌన్: నగరంలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. గురువారం రాత్రి నుంచి కురిసిన వర్షం అలాగే కొనసాగింది. కొద్దిసేపు సన్న జల్లులు పడి వర్షం తగ్గిందని భావించిన ప్రజలు బయటకు రావడంతో వర్షం పెరగడంతో తడిసి ముద్దయ్యారు. నగరంలోని బీకే బజార్‌లో డ్రెయినేజీ పొంగి రహదారులపై పెద్ద ఎత్తున మురుగునీరు ప్రవహించింది. ప్రయాణికులు వానలో తడుస్తూనే బస్టాండ్‌కు వెళ్లారు. ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల చిరు వ్యాపారులు తీవ్రఇబ్బంది పడ్డారు. నగరంలో 2వేలకుపైగా వీధి వ్యాపారులు ఉండగా వర్షం వారి జీవనోపాధిపై ప్రభావం చూపించింది. ఇల్లెందు క్రాస్‌రోడ్డులో వర్షపునీరు రహదారులపై నిలవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.


బీకే బజార్‌లో వరదనీరు

శ్రీనివాస్‌ను అభినందించిన

హీరో బాలకృష్ణ

సాంస్కృతికం: నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాస్‌ను హీరో బాలకృష్ణ అభినందించారు. పైసా వసూల్ ఆడియో ఆవిష్కరణకు విచ్చేసిన హీరో బాలకృష్ణ శుక్రవారం హైదరాబాద్ బయల్దేరి వెళ్తూ స్థానిక హోటల్ వద్ద శ్రీనివాస్‌ను పిలిచి ప్రత్యేకంగా అభినందించారు. ఆడియో ఆవిష్కరణకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చేందుకు కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నట్టు తెలిపారు.


శ్రీనివాస్‌ను అభినందిస్తున్న బాలకృష్ణ

ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

తిరుమలాయపాలెం: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం దమ్మాయిగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈసంద్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలువేసి నివాళులర్పించారు. జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బోడపట్ల సతీష్, వెంకన్న, వీరన్న, బి.వెంకటయ్య, పానుగంటి సోమయ్య, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

రూరల్, కూసుమంచిలో భారీ వర్షం

● అన్నదాతల్లో ఆనందం

ఖమ్మంరూరల్: ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన భారీవర్షంతో మండలంలోని అన్నదాతలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. వాగులు, చెరువులు కుంటలు నిండుకున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. అదేవిధంగా తల్లంపాడు, కొండాపురం, పొన్నెకల్లు, గోళ్లపాడు తదితర గ్రామాలలోని చెరువులు నిండి అలుగులు పోసేందుకు సిద్ధంగా ఉన్నాయి. శుక్రవారం కురిసిన వర్షంతో పత్తి, మిర్చి, అపరాలు పంటలకు మంచిమేలు చేకూర్చడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కూసుమంచి:మండలంలో శుక్రవారం సాయంత్రం వరకు ఓమోస్తరు వర్షం కురిసింది. ఫలితంగా వర్షపునీరు చెరువుల్లోకి మళ్లింది. 9మి.మీ.వర్షం కురిసినట్లు రెవెన్యు అధికారులు తెలిపారు.. ఇప్పటివరకు వెలవెలబోతున్న చెరువుల్లోని గుంతలు నిండాయి. ఈవర్షం మెట్టపైర్లు ఊపిరిపోసుకున్నాయి. 15 రోజులుగా ఎండాకాలం తలపిస్తు ఎండలు రావడంతో కొంత వడబడ్డాయి. ఈక్రమంలో శుక్రవారం కురిసిన వర్షంతో పైర్లు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా బోర్లలోకి బావుల్లోకి నీటి ఊట పెరిగే అవకాశం ఉంది. కూసుమంచి, గట్టుసింగారం, నేలపట్ల, మునిగేపల్లి, చౌటపల్లి తదితర గ్రామాల్లో పత్తిపంటకు మంగళవారం రైతులు కాంప్లెక్స్ ఎరువులు పిచుకారీ చేస్తున్నారు.



కాంప్లెక్స్ ఎరువులు పిచికారీ చేస్తున్న రైతులు



నిండిన తల్లంపాడు చెరువు

నేలకొండపల్లి సమాచారం

తహసీల్దార్	97013 46961
ఎంపీడీవో	94409 06919
ఎస్ఐ	94409 04255
ఎక్సైజ్ సీఐ	94409 02672
ఏవో	88866 14221
ఎంఈవో	96403 16189
ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్	81422 29945
ఏఈ, పీఆర్	98484 80907
ఈవో పీఆర్‌డీ	99591 23364
ట్రాన్స్‌కో, ఏఈ	94408 11511
పశువైద్యాధికారి, రాజేశ్వరపురం	94418 96377
పశువైద్యాధికారి, చెర్వుమాధారం	99638 31898

రేపు రేషన్‌డీలర్ల విస్తృత స్థాయి సమావేశం

తిరుమలాయపాలెం: రేషన్ డీలర్లకు కమీషన్లు పెంచాలని, గౌరవవేతనం రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ ఆదివారం ఖమ్మంలో ఐఎంఏహాల్‌లో జరిగే జిల్లాస్థాయి విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయాలని రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం జిల్లానాయకుడు రాయల ప్రసాద్ తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెంలో రేషన్‌డీలర్ల సంఘం సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డీలర్లకు ప్రభు త్వం ఇస్తున్న కమీషన్లలో జీవనం గడవడం కష్టంగా ఉందన్నారు. గౌరవవేతనం రూ.30వేలు ఇవ్వాలన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగే జిల్లాస్థాయిడీలర్ల విస్తృత స్థాయి సమావేశానికి రాష్ట్రఅధ్యక్షుడు బత్తుల రమేష్ 15 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు యడ్ల ముత్తయ్య,ర బాలరాజు, మధు, సుందర్ రావు, ప్రసాద్, దర్గయ్య, నవీన్, మదార్,లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయిలో శుక్రవారం కనకదుర్గ శ్రావణ మహోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ప్రతిఏటా శ్రావణమాసం నాలుగో శుక్రవారం కనకదుర్గ మహోత్సవ ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. శుక్రవారం కూడా కనకదుర్గ మహోత్సవ ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాలకు వివిధ ప్రాతాల నుంచి భారీగా భక్తులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయం చుట్టు ఎడ్లబండ్లు ట్రాక్టర్లతో ప్రదర్శలు చేశారు. అమ్మవారికి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ యల్లయ్య, మాజీ సర్పంచ్ గూడూరి లక్ష్మి కాంతయ్య, ఎంపీటీసీ శ్రీను,మహేష్ స్థానిక నేతలు గూడూరి ఉపేందర్, వెంకన్న, బాలరాజు, కొత్తపల్లి వెంకటరెడ్డి, కాకి వెంకటరెడ్డి, కె.సరిత, రంగారెడ్డి, నాగయ్య, సోమయ్య, కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మురుగు మరుగయ్యేదెన్నడో..?

గ్రామాల్లో అధ్వానంగా అంతర్గత రహదారులు ● కొద్దిపాటి వర్షాలకే బురదమయంగా వీధులు

కూసుమంచి: గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ, డ్రైనేజీల నిర్మాణం అధికారులకు పట్టడం లేదు. కొద్దిపాటి వర్షాలకే వీధులు జలమయమవుతున్నాయి. ఫలితంగా వీధుల్లో నడకే నాట్యంగా మారుతోంది. వర్షపు నీరు పోయేందుకు అవకాశం లేకపోవడంతో వీధుల్లోనే నీరు నిలిచిపోతుంది. దీంతో గ్రామాల్లో పరిస్థితి దారుణంగా తయారవుతోంది. ప్రధానంగా పారిశుధ్య సమస్యతో దోమల బెడద తీవ్రమవుతోంది. క్రిమికీటకాలు ఇళ్లలోకి వస్తు ఇబ్బంది పెడుతున్నాయి. కాలనీల్లో పరిస్థితి చెప్పలేకుండా ఉంది. అన్ని గ్రామాల్లో, తండాల్లో పరిస్థితి ఇదేవిధంగా ఉంది. స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు గడుస్తున్నా మౌళిక సదుపాయాల కల్పన లేకుండా పోయింది. కనీసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోనైనా నిధులు కేటాయిస్తే బాగుంటుంది. పాలకులు నిధులు కేటాయించి అన్నిగ్రామాలకు అంతర్గత రహదారులు, డ్రైనేజీలు నిర్మించి సమస్య తీర్చాలని కోరుతున్నారు.





బురదమయంగా మారిన అంతర్గత రహదారులు

అనారోగ్యంతో ఉన్నవారికి వ్యాక్సిన్ వద్దు

మండల వైద్యాధికారి కృష్ణవేణి ● రెండురోజుల్లో 24వేలమందికి టీకా

కూసుమంచి: ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పిల్లలకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేయించొద్దని మండల వైద్యాధికారి డాక్టర్ కృష్ణవేణి తెలిపారు. మండలంలో శుక్రవారం రెండోరోజున పలుగ్రామాల్లో ఎమ్మార్ వాక్సిన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తట్టు, రూబెల్లా నివారణకు టీకాలు వేయించిన సమయంలో అలర్జీకి గురయిన వారు కూడ ఈటీకా వేయించవద్దని తెలిపారు. రెండురోజుల్లో 24వేల మంది పిల్లలకు వాక్సిన్ వేసినట్లు తెలిపారు. తట్టు, రూబెల్లా వ్యాధులు సవాలుగా మారుతున్న క్రమంలో ప్రభుత్వం ఈచర్యలు చేపట్టిందని అన్నారు. అంగన్‌వాడీకేంద్రాలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో సెప్టెంబరు-25 వరకు వేస్తున్నట్లు తెలిపారు. బడిబయటి పిల్లలకు కూడ వేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో హెల్త్ అస్టెంట్ విజయ్ పాల్గొన్నారు.



కూసుమంచి ఉన్నత పాఠశాలలో వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్ఎంలు

వందశాతం మరుగుదొడ్లనిర్మాణం చేపట్టాలి

శిక్షణ కలెక్టర్ హనుమంత్‌కొడంబా ● తిరుమలాయపాలెంలో అధికారులతో సమీక్ష

తిరుమలాయపాలెం: గ్రామాలలో పారిశుధ్య నిర్వాహణకు ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని శిక్షణ కలెక్టర్ హన్మంతుకొడంబా తెలిపారు. శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది మండల పరిషత్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం రూ.12వేలు ఆర్థికసాయం అందిస్తుందని లబ్ధిదారులు ఆసక్తిచూపడం లేదని కారణాలు తెలుసుకోవాలన్నారు. వీటిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా తయారు చేయాలన్నారు. మండలంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణాలుచేపట్టేందుకు రెండవ విడత కింద రూ.6345 మరుగుదొడ్ల మంజూరయ్యాయన్నారు. వీటిని నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలన్నారు. గ్రామాలలో బహిరంగ మలమూత్ర విసర్జన చేయడం వలన అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. జిల్లాలో మండలాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా తయారు చేయాలన్నారు. లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇసుకును సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎం.నగేష్, డీఆర్‌డీఏ పీడీ మురళీధరరావు, డిప్యూటీ సీఈవో భారతి, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వెంకటపతిరాజు, ఎంఈవో సత్యనారాయణ, ఏఈ హనుమంతరావు, ఏపీఎం కిరణ్‌రాయ్, ఏపీవో నర్సింహారావు, ఈవోఆర్‌డీ భవాని, కార్యదర్శులు బానోతు బాలాజీ, ధనలక్ష్మి పాల్గొన్నారు





హాజరైన అధికారులు, మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ హనుమంత్ కొడంబా